
వేదాంగాలు

# గృహ వాస్తు మర్మములు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org | Mobile App: Free Gurukul | email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul | Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!



ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓమ్.

వందే మహాకాళికామ్

# గృహవాస్తు ధర్మములు

దైవజ్ఞ చక్రవర్తి బిరుదాంకితులు

బ్రహ్మశ్రీ ముండూరు వీరభద్ర సిద్ధాంతిగారిచే

రచియింపఁబడినది.



ప్రకాశకులు:

కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు,

సంస్కృతాంధ్ర బుక్ డిపో, [స్థాపితం 1882] రాజమహేంద్రవరం.

# మనవి

ఈ గ్రంథమునందు తాళపత్ర గ్రంథాంతర్గతములైనట్టియు, అనేక వాస్తుగ్రంథాంతరములందుగలట్టియును, దేశకాలానుగుణ్యముగా వాడుకలో ఉండి వాడబడుచున్నట్టియు విషయములనూ మా వంశపరంపరాగతముగా వచ్చుచున్న అనేక ధర్మవిషయములనూ వాస్తుసంబంధమగు మర్మములు ప్రకృతివాసనకు అందరకూ సులభముగా తెలియుటకుగాను, ఈ గ్రంథము ప్రత్యేకముగా గృహవాస్తుమర్మములు అను పేరుతో సమకూర్చితిని. ఇట్లు ధర్మసందేహములు ప్రత్యేకముగా తెలియచేయు గ్రంథముల వాస్తువు ఇదివరలో లేనందుననూ లిఖితగ్రంథములు జీర్ణములగుచో. (బోద్ధారో మత్సరగ్రస్తాః ప్రభవస్మయదూషితాః అబోధోపహతశ్చాన్యే జీర్ణమంగే సుభాషితం అన్నట్లు) ఎంచి మద్గ్రహంబునగల లిఖితవిషయములు కొన్నిటిని లోకోపకారార్థము చేయ వ్రాయంబూనితిని. ఇది ప్రథమముద్రణమగుటచే లిఖితదోషములగాని ముద్రణాదిదోషములుగాని ఉండియుండవచ్చును. చదువరులు నీరము విడిచి క్షీరములనే గ్రహించుదురుగాకయనియు మద్గ్రంథాభివృద్ధికిన్ని తోడ్పడుదురుగాకయని ప్రార్థించుచున్నాను.

ఇట్లు:

గ్రంథకర్త.




1 వర్గోత్పత్తి
2 దిక్సాధన
3 విదిగ్గృహఫలం
4 గృహనిర్ణయము
5 గృహభేదఫలము
6 రాత్రి శంకుస్థాపనఫలం
7 రాశి
8 గర్భిణీలకు నియమము
9 గణిత సమాసము
10 గృహక్షేత్రప్రమాణము
11 గృహస్థాన వర్జ్యములు
12 రాత్రి వర్జింపవలసిన కార్యములు
13 గోడ ఎత్తు
14 మయమతం
15 గణితనిర్ణయము
16 మరియు
17 మరియు
18 గృహాయామ సంఖ్యాఫలం
19 తిథి నిర్ణయము
20 క్షేత్రీకృతపదఫలం
21 నూతనగృహమునకు (నూతన సామగ్రి)
22 మరియు
23 మరియు
24 అన్యవేశ్మద్వారు
25 వీధిశూలాదులు
26 దృష్టివిస్తార ప్రకారః
27 దండమానము
28 ద్వారశూలు
29 పరగృహసమీపాదిః
30 గింది తావులు
31 సమసంఖ్య
32 వెన్నుపోటు
33 వెన్నుపోటు లేదు
34 మహానక్షత్రాదులు
35 తినాశనం
36 నామనక్షత్ర ప్రాధాన్యత
37 జన్మనక్షత్ర ప్రాధాన్యత
38 గణితావశ్యకత
39 క్షేత్రోద్వారస్థాపనభాగాః
40 కూపభేదములు
41 గృహపర్యాయ నామములు
42 లగ్నచంద్రుడు
43 పురుషశంకు నిర్ణయము
44 స్త్రీ శంకులక్షణములు
45 స్త్రీ పురుష శంకుల ఉపయోగం
46 ఆరంభదిశ
47 శంకుజాతి
48 వృక్షశూలఫలము
49 శల్యవిచారణ
50 పురుషప్రమాణము
51 స్థలంలో నీళ్ళు పారుదల
52 లోగిలియొక్క ఎత్తుఫలం
53 స్థలోన్నతఫలం

54 గృహక్షేత్రభాగము

55 వివాహవేదిక

56 వెన్నుగోటు

57 గృహచిత్రలేఖన

58 భవంతి ప్రకారః

59 పారులు

60 దూలమునకు అడ్డము (వెన్నులు నిడువు నడుచుట)

61 ద్వారముపై గురుజావగైరా

62 గుణాధికం గ్రాహ్య

63 గుణాధికం గ్రాహ్యా

64 పంచ (విష ముమువు) పరిస్థితులు

65 గోడా మొ॥ పడినందున ఫలం

66 స్మశానసమాంప ఫలం

67 వాయసశాంతిః

68 కపోతశాంతి

69 మొండిచేయి

70 రావణహస్త లక్షణము

71 గృహం కుక్కా ఎక్కుట

72 శుభకార్యానంతరం గృహారంభః

73 ద్వారాగాలు నిలుపుట

74 కర్తరిలో చేయదగ్గ కార్యములు

75 కర్తరియందు చేయదగని కార్యములు

76 శంకువు కదలింపు డితే

77 డిటో

78 శంఖుస్థాపనకు కాని సమయం

79 డబ్బింగాళా

80 అతిఫలం

81 దూలము వేసే క్రమము

82 శేషాంకేన ఫలంజ్ఞేయం

83 ధనములు పంద్రడెందు

48 ఋణమును (ఖర్చు)

85 గృహమందు భోజనపద్ధతి

86 శయనపద్ధతి.

87 నవగృహాదీపము గోపృప్రవేశం

88 స్థలభోగదశ

89 స్థలాద్వాణము

90 మరిపక పద్ధతి

91 గృహమధ్యే వృక్షముకూడదు

92 గృహోపశ్యకత

93 పరగేహాఫలం

94 పాదచ్ఛాయలకు ఘడియలు

95 పాదచ్ఛాయలు కొలతపద్ధతి

96 వృత్తక్షేత్రమునకు పదంకట్టు పద్ధతి

97 సింహద్వార బంధప్రమాణము

98 డిటో శివ పద్ధతి

99 తలుపు స్వయంగాపడితే ఫలం

100 గృహమందు సూర్యరశ్మి లేకుంటే ఫలం

101 దొడ్డివైపు సింహద్వారం

102 జీర్ణగృహోద్ధరణ

103 గృహమందు గృహవ్యాధిప్రవేశం

104 దోషభాగాలు

105 సర్పం, గూడగూడ నివాసఫలం

106 గృహంపైని నూనెర కవంటివర్షఫలం

107 ఉపద్రవములుగలిగినచో చేయదగినది

108 గృహస్థాపన మృత్యుయంత్రము

109 గృహారంభప్రవేశాదులందు పూజావి॥

110 అన్యజాతి శిల్పఫలం

111 గుణాధికతరలగ్నం

112 ప్రతిష్టాసమయఫలం

113 శుక్లకృష్ణపక్షశుద్ధిః

114 భిన్నాగజతిము

115 పాదవులో మాత్రమే అంగుళాదులు చెప్పవలెనని మరిపకమతం

116 శంకుస్థాపన ఎక్కడచేయవలెను

117 ధ్వజస్థంభము

118 గృహదంద్రయోగము

119 8 సంllరములలో నష్టయోగం

120 5 సంllరంలో నష్టయోగము

121 ఒకసంవత్సరంలో నష్టయోగం

122 గృహం పరాధీనమయ్యేయోగం

123 అచిరకాలములోనే నష్టయోగం

124 ఏగ్రహము జలహీనమైనపుటనల ఏవిధంగా నష్టం సంభవింపును

125 డిమెం మరియొకతూరి
126 గృహారాజయోగము
127 గృహానుకూలమగు రాయయోగములు
1 8 గృహం 1(0 . 00 సం॥ ల యోగం
129 గృహాలక్ష్యయోగము
130 అష్టయోగములు మరికొన్ని
131 గృహారంభ వర్జ కాలము
132 గురుశుక్రుల మూఢ బాల్య, వార్ధ క్యములయందు
133 అస్త బాల్య వార్ధక్యములందు గృహా రంభముచేయుటకు ఫలం
134 ధూమకేతూదయము
135 సింహ, కుంభ రవులయందున్న గురుడుండగా గృహారంభం
136 మూఢాలయందు చేయతగ్గ కార్యములు
137 మౌఢ్యదోషంలేని విషయములు
138 సాస్తమానము (గజము)
139 తిథియొక్క ప్రాశస్త్యము
140 చర, స్థిర, నిత్యవాస్తు పురుషుల ప్రాశస్త్యము
141 స్థిరవాస్తులక్షణము
142 హస్తము, దండము, రజ్జువు వీని ఉపయోగములు
143 బాల్య,యౌవన,కౌమార వార్ధక్యంలు
144 గృహస్తంభలక్షణం ఫలం
145 మరియొక స్తంభలక్షణం
146 స్తంభదోషము
147 దూలములు లక్షణములు ఫలములు
148 దూలములువేయుక్రమము
149 జాతకబలము ననుసరించి గృహయోగములు సఖే (అప్రయత్నముగా గృహయోగము) (ములు
150 ఎవనికి చిత్రవిచిత్రమగు గృహములుం
151 ఎవనికి మేడలంతస్తులలోను ప్రాకారములుకలిగిన గృహముండును.
152 అనాయాసముగా గృహములు, భూములు ఎవనికివచ్చును.
153 దైవికగృహము ధర్మకర్తకలిగేయోగం
154 ఎవనికి విచిత్రమగు సౌధ ప్రాకారనిర్మిత గృహముండును.
155 అనేకగృహములు కట్టుచుండేయోగం
156 స్థిరముగా గృహముండేయోగం
157 శుభంబుకలుగుచుండే గృహయోగం
158 ఎట్టిజాతకునకు మేడలయందు నివాసం
59 రాళ్ళతోనిర్మించిన గృహముండేయో॥
160 ఎట్టిజాతకులకు ఇటుకలచే నిర్మింపబడిన గృహముండును.
161 ఎట్టిజాతకునకు ద్రుమాలచే నిర్మింపబడిన గృహముండును.
162 ఎట్టిజాతకుడు పూరింట్లయందే కాపురముచేయును.
163 సోదరుని యింటియందుండేయోగం
164 స్వశక్తివల్ల గృహసంపాదన
165 కళత్రంవల్ల గృహలబ్ధి
166 జ్ఞాతి లేక శత్రురూపమగుగృహముం॥
167 గృహాదులుగల్గే వయస్సు నిర్ధారణ
168 గృహనాశనమయ్యేయోగం
169 ఎన్నిగృహములవరకూ సంపాదించువాడగును
170 ఎన్నిగృహములు పోగొట్టుకొనును.
171 ఇల్లు అమ్ముకొనునట్టియోగము
172 ఇల్లుతనఖాపెట్టుట అన్యాక్రాంతంచే॥
173 కోర్టువేలము
173 గృహము తగులబడినయోగం
174 మండలేశానయనమ్
176 , ,,
177 ఆజ్ఞాపనయనము
178 గృహ పావం (నీళ్ళకుండు)
179 ఆటస్థలము, ప్లేగ్రౌండ్, క్రీడాస్థలం
180 మూలమట్టసరిచూచే పద్ధతి
181 గృహోద్వాణము
182 గ్రామదిగర్వణము
183 గ్రామార్వణము
184 గృహనిరూపణ

శ్రీ ర స్తు

# గృహవాస్తుమర్మములు

శ్లో. జ్యోతిర్మయం శాంతమయం ప్రదీప్తం । విశ్వాత్మకం విశ్వపరం నిరీశం ఆద్యంతశూన్యం సకలం కలాపం । శ్రీవిశ్వకర్మణ్యామహం [నమామి.

## వర్గోత్పత్తి.

శ్లో. అకచటతపయశవర్గాః స్తౌస్థితాః క్రమశః ।
అవర్ణెషోడశజ్ఞేయాః స్వరాః కాదిషుపంచసు ।
పంచకంచైవ వర్ణానాం స్యుర్యశౌచతురక్షరా ।
ఏకోనఖేషు వర్ణానాం స్వరశాస్త్ర విశారదైః॥

తా. అ క చ ట త ప య శ అను ఎనిమిది వర్గులుగలవు. అందు "అ" వర్గునందు అ ఆ లు పదహారు అక్షరములను "క" వర్గు మొదలు "ప" వర్గువరకు అయిదేసిఅక్షరములను, "య" "శ" వర్గులకు నాలుగేసి అక్షరములను మొత్తం 49 అక్షరముల అని జ్యోతిశశాస్త్ర విశారదులు చెప్పివున్నారు.

## దిక్సాధన

శ్లో. ప్రాసాదే సదనేలింగేద్వారే కుండేవిశేషతః ।
దిఙ్మాత్రభేకులనాశం స్యాతస్మాత్సం సాధయేద్దిశః॥

తా॥ ప్రధానమగు గృహము, భోజనము, ద్వారము, కుంభము వగైరాలుయుండు స్థానములుగలుగుట వలన యాస్థానమును ముందుగా దిక్సాధన చేయవలయును.

## విధిగృహఫలం

శ్లో॥ వాయవ్యాంచ తథా హ్యాగ్నేయాం గృహం ప్రతిముఖం యది
అగ్నినాదహ్యతే క్షిప్రం ఇత్యాహ భగవాన్ భృగుః।
నైఋత్యాంచ తథేశాన్యాం గృహంచయది వేశ్మకం।
నాశమాప్నోతి శీఘ్రం తు వ్యాధిశ్చ కలహంభవేత్॥

తా॥ వాయవ్యమునందుగాని ఆగ్నేయమునందుగాని ముఖముగలిగి నదిక్కుగా (ఎదురుగ) కట్టినగృహము అగ్నిచే దహింపబడుననియు, హరింపబడుననియు, భృగుమహర్షి చెప్పెను. మరియు ఈశాన్య నైఋత్య దిశల కభిముఖముగలిగి దిశకెదురుగ కట్టినగృహము నాశనము పొందుననియూ కలహములచే పీడింపబడుననియు చెప్పెను.

## గృహనిర్ణయము

శ్లో॥ ప్రాగాద్యాశిషు సంస్థితంగృహముఖద్వారం వశాద్గృహంజ్ఞేయం
పశ్చిమచోత్తరం త్వథగృహం ప్రాగ్యామ్యమేవంచతుః॥

తా॥ తూర్పు మొదలగు దిక్కులయందు ఉంచబడిన గృహముఖద్వారము(సింహద్వారం) ననుసరించి గృహములనెరుంగవలయును అనగా తూర్పునకు సింహద్వారము ఉంచినగృహము పడమటిగృహమనియు, దక్షిణముదిశకు అభిముఖ సింహద్వారముగల గృహము, ఉత్తర గృహమనియు, పడమటినైపునకు అభిముఖద్వారముగలదితూర్పుగృహ

మనియు, ఉత్తరదిశకు అభిముఖముగల సింహద్వారగృహము, దక్షిణ గృహమనియూ నెరుంగవలయును. అనగా సర్వత్ర గృహముఖద్వార (సింహద్వారము) ననుసరించి గృహనిర్ణయము చేయవలయుననుట ఇట్లు ప్రాగాది నాల్గుగృహములను నెరుంగవలయును.

## గృహారంభ కాలము

శ్లో. పూర్వాహ్ణేచోత్తమం ప్రోక్తం. మధ్యాహ్నేమరణం విదుః।
సంధ్యాయేచతపాయాంచ సర్వయేస్యాతి మిచ్ఛతా॥

తా. గృహారంభము పగటి పూర్వాహ్ణమందుచేయుట ఉత్త. మము. మధ్యాహ్నమందు మరణప్రదము. సంధ్యలు రాత్రికాలమందును అభీష్టార్థ కోరువాడు చేయకూడదు.

## రాత్రి శంకుస్థాపన ఫలము

శ్లో. శంకోస్సంస్థాపనం రాత్రౌ నకర్తవ్యం కదాచన
యదికుర్యాత్కర్తృహానిః గృహహానిర్న సంశయం.

తా. రాత్రికాలమందు శంకుస్థాపనచేయకూడదు. అట్లుచేసి కేని గృహహానియు కర్తృనష్టమున్నా కలుగును.

## రాత్రి

శ్లో. రాత్రిభాగంచతుః కృత్వాఅంత్యభాగం గృహాదికె
ప్రతిష్ఠేమ్వాపి తత్కార్యం విశ్వకర్మా బ్రవీదిదం.

తా. రాత్రికాలము 4 భాగములుగాచేసి అందు 4వభాగమందే యలలో గృహారంభ ప్రతిష్ఠాదులు చేయవచ్చునని విశ్వకర్మచెప్పెను.

## గర్భిణీపతినియమము

శ్లో॥ గర్భిణీయది పత్నీ చైన్నకుర్యాద్గృహకర్మణి
యదికుర్యాద్గర్భహానిః గృహేహానిర్న సంశయః
పంచమాసమితం కార్యంఅత ఊర్ధ్వంనకారయేత్.

తా॥ భార్య గర్భవతిగానున్నప్పుడు గృహారంభాదుల చేయకూడదు. అట్లు చేసినచో గర్భహానియు గృహమందున్నూ హానియు కలుగును. అయిదుమాసములపర్యంతము చేయవచ్చును. అటుపైన చేయకూడదు.

శ్లో॥ సింధుస్నానంద్రుమచ్ఛేదంవపనంప్రేతవాహనం విదేశగమనం
చైవనకుర్యాద్గర్భిణీపతిః॥

తా॥ గర్భిణీస్త్రీయొక్క భర్త సింధుస్నానము, చెట్లునరకుట, క్షౌరము, శవమునుమోయుట, విదేశయానము చేయకూడదు.

## గణితప్రమాణము

శ్లో॥ ఏకాదశయవాదూర్ధ్వం యావద్ద్వాత్రింశ హస్తకం।
తావదాయాదికం చింత్యంతదూర్ధ్వ నైవచింతయేత్॥

తా॥ పదునొకండువగింజల ప్రమాణముమొదలు 32 హస్తముల పర్యంతము ఆయాదిఫలములు చూడవచ్చును, అంతకుమించినయెడల గణితముచేయనవసరం (అనగా ఆయాదిఫలవిచారణ అనావశ్యకము) లేదు.

## గృహగర్భప్రమాణము

శ్లో. గృహంచతుర్హస్త మితిప్రవృద్ధ్యాయావ ద్వాత్రింహస్తమితి
ప్రమాణం తతఃపరంభూపతి మందిరాణాం యావచ్ఛతం
చాష్టకరాభియుక్తం.

తా. ఏకశాలాది గృహములకు 4 హస్తములు గర్భమనియు 32 హస్తములవరకు చతుశ్శాలాప్రమాణమనియు రాజభవనాదులకు 8 హస్తములనుంచి 100 హస్తములవరకును అనియుశాస్త్రము.

## రిక్తస్థాన వర్జ్యములు

శ్లో. దేశగ్రామగృహే భూమౌమంత్ర మౌషధదైవతం।
స్వామినో గురుభృత్యాదౌ రిక్తస్థానం వివర్జయేత్.

తా. దేశము, గ్రామము, గృహము, భూమి, మంత్రము, ఔషధము, దేవత ప్రభువు, గురువు, సేవకులు మొదలగునవి శత్రుత్వముగలవి ఎన్నడునూ పరిగ్రహింపకూడదు.

## రాత్రి వర్జింపదగిన కార్యములు

శ్లో. స్తంభగ్రామనివాసంచ తథారాజ్యాభిషేచనం।
రాత్రికాలే భవేద్ధాని పూర్వాహ్ణే శుభదోమతం.

తా. స్తంభప్రతిష్ట (శంకుస్థాపన గృహారంభము) గ్రామప్రవేశము రాజ్యాభిషేకము ఇవి రాత్రియందుచేయుట హానిప్రదము. పగటియొక్క పూర్వాహ్ణకాలమందుచేయుట శుభప్రదము.

శ్లో. కృషించబీజవాపం నరేంద్రాభిషేకం సువిద్యాగృహారంభ
దేవ ప్రతిష్ఠా క్రియాస్స ప్తచౌలాదికా నామధేయా క్రియాంచ
తుపాయాం నకుర్వంతితజ్ఞాః.

తా. కృష్యారంభ, బీజావాపన, పట్టాభిషేక, విద్యారంభ, గృహారంభ, దేవప్రతిష్ట చౌలాదిసప్తక్రియాదులు (అనగా జాతకర్మ, నామకర్మ, అన్నప్రాశన, అక్షరాభ్యాసచౌల, సీమంతాదులు) రాత్రి కాలమాదు చేయరాదు.

## గోడ ఎత్తు

శ్లో. గృహస్యయద్విస్తారః సైవోచ్ఛ్రాయః నిశ్చయశ్శుభదః
శాలైకేషుగృహేష్వపివిస్తారద్విగుణీతం దైర్ఘ్యం.

తా. ఏకశాలాగృహములకు గర్భంయొక్క వెడలుపు యెంతో అంతగోడయెత్తు వుండవలయును. వెడలుపునకు రెట్టింపుకుతక్కువ కాని (యెక్కువయెంతేని) పొడవు వుండవలయును.

## మయుడు

శ్లో. గేహాదిమాత్రమారభ్య యద్విస్తారేతథోన్నతం
తిన్యగేహాంన్నృణాంవృద్ధిః మయేనపరిభాషితం.

తా. గృహముయొక్క గర్భవెడలుపు ఎంతో గోడఎత్తు అంత వుండవలయునని మయుడచే చెప్పబడినది.

## గణిత నిర్ణయము

శ్లో. ఆయః కల్ప్యహస్తమానైః కరైశ్చతుష్కే తేమాత్రాభిర్మితే
మాతృకాభిః మర్త్యపర్యం కాసనేమందిరేచ దేవాగారే
మండపేభిత్తిబాహ్యం.

తా. ఆయుధనాదులు అంగుళాదిమానములచే నిర్మింపబడిన హస్తాదులచే (గజము) గణితము చేయవలయును. పర్యంక ఆసన. గృహాదులకు భిత్తిమధ్యనుంచియు దేవాలయము మండపము వగైరావాటికి భిత్తిబాహ్యప్రదేశమునుంచియు గణితము చేయవలయును.

మరియు

శ్లో. గృహే మృన్మయేమానమస్తః ప్రధానంతధాచేష్టికా భిత్తి
భాగేతదర్ధం తధాచోపలానాం సభిత్యాసదైవ ప్రకుర్యాద్బ్రం
ఖశ్చాన్యథా వి త్తనాశం.

తా. మంటచేనిర్మింపబడు (గోడలు) గృహమునకు గోడలుగాక ఉల్లోపునుంచియు ఇటికలచేనిర్మింపబడు గృహమునకు గోడమధ్యనుంచియు రాళ్ళచేనిర్మింపబడువాటికి గోడలసహాయున్నా గణితము చేయదగ్గది.

మరియు

శ్లో. భిత్తిమధ్యైకృతంవేశ్య, భిత్యాదా దేవతాస్థవే
భిత్తికన్యస్న దేవానాం త్రివిధం సూత్రలక్షణం.

తా. గృహాదులవిషయమై గోడమధ్యనుంచియు దేవాలయాదులకు గోడసహాయమున్నా, దేవతాలయాములకు గోడలుగాక యున్నా గణితము చేయవలయును.

## గృహాయామ సంఖ్యాఫలం

శ్లో. గృహస్యాయామ సంఖ్యాంతుచతుర్హస్త ప్రశస్యతె
తన్యూనే శుభదం ప్రోక్తమధికే స్యాద్ధనక్షయం.

తా. గృహము యొక్క (బంగాళా) వెడలుపు నాలుగుహస్తము లుండుట ప్రశస్తము అంతకంటె తక్కువయున్నా శుభదము, అంతకు హెచ్చు ధననాశనము.

## భిత్తినిర్ణయము

శ్లో. దేవానాం లోష్టకం భిత్తిః ప్రాకారే ష్టకం తథా,
నరాణాంచ మృణ్మయేన ఇష్టకం విశ్వకర్మణా.

తా. దేవాలయాదులను పాషాణములతోను, ప్రాకారాదులను ఇటుకలతోను మనుష్యులకు ఇటుకలు, మట్టితోనున్నా గృహములు నిర్మింపవలయును అని విశ్వకర్మ చెప్పెను.

## క్షేత్రకృతపదఫలం

శ్లో. పదంపూర్ణం ఫలంపూర్ణం భిన్నం ఫలంభిన్నం
విషమేచఫలంపూర్ణం సమేనాశం బ్రహ్మార్మతిః.

తా. క్షేత్రకృతిపదము భిన్నముగాక పూర్ణఫలముల నిచ్చునవియు. భిన్నమయినపదము ఫలములను భిన్నముచేయుననియూ బేసి సంఖ్యగలపదము పూర్ణఫలములనిచ్చుననియు సమసంఖ్యగలపదము ఫలములను నశింపచేయుననియు మయబ్రహ్మయొక్క అభిప్రాయముగానున్నది.

## నూతనగృహమునకు నవాత్మసామగ్రి

శ్లో. ఇష్టకాలోష్ట పాషాణమృత్తికాజీర్ణ మూలకం
తృణంపర్ణం బుధైః ప్రోక్తం దారుసూత్రం గృహేయవై.

తా. గృహాదులకు ఇటుకలు, రాయి, పాషాణాదులు, మన్ను, ఇనుము, గడ్డి, ఆకులు, కఱ్ఱ మొదలగునవి క్రొత్తవియే వుపయోగించవలయును.

మరియు

శ్లో॥ నూతనేనూతనం కాష్టం జీర్ణేజీర్ణంప శశ్యతే
జీర్ణేచనూతనం ప్రోక్తంనోజీర్ణం నూతనేమనుః.

తా. నూతనముగా నిర్మింపబడువాటికి నూతనకష్టాదులన్నే (మ్రానులు) ఉపయోగించవలెను జీర్ణగృహాదులకు జీర్ణ కాష్ట పనికి ఉపయోగించవచ్చును. జీర్ణగృహాదులకైననూ క్రొత్తమ్రానులు వగైరా వుపయోగించవలెనుగాని నూతనగృహాదులకు జీర్ణములగునవి ఎంతమాత్రమున్నూ ఉపయోగించుట శ్రేయస్కరముగాదు ఇట్లని మనః బ్రహ్మయొక్క వాక్యము.

మరియు

శ్లో॥ నగృహంకార యేద్దీమాన్ వుగాణై ర్నచ దారుభిః
కుర్యాన్నాప్నోతి మరణం సంపదాం నాశమేవచ.

తా. బుద్ధిమంతులగు శ్రేయోభిలాషులు పాతమ్రాకులను యోగించకూడదు. అట్లుచేసినోని మరణమును సంపదలయొక్క ...ను పొందుదురు.

# అన్య వేశ్మ దారు

శ్లో॥ అన్యవేశ్మ స్థతించారు నైవాన్యస్మిన్ ప్రయోజయేత్ ।
నతత్రవసతేకర్తా వసన్నపినజీవత్.

తా. పరాయిఇంటి నాగొయ్యి పాత్రమానులను తమయింటికి ఉపయోగించుకొనకూడదు అట్లుచేసిరేని యజమాని అచ్చట నివాసమేచేయుడు. అట్లుజాగినగా మరణము పొందును.

## వీధిశూలాదులు

శ్లో. విష్ణుపృష్ఠం వీధిశూలం శక్తిపార్శ్వంచవర్జయేత్ ।
దృష్టించశైవ మూర్తీనాం శోకరోగభయప్రదం.

తా. విష్ణాలయమునకు వెనుకనున్నా, ఈశ్వరాలయమునకు ఎదుటనున్నా, శక్తిఆలయములకు పార్శ్వములయందును, వీధిశూల (ఎదుట) యందునూ గృహములుకట్టుట విడువవలెను. అట్లుగాక కట్టిరేని శోకములు, రోగములు, భయములు పొందుదురు.

## దృష్టివిస్తారప్రకారః

శ్లో. రుద్రాణాంశతదండంచ, విష్ణుపృష్ఠేత్రింశతి, ।
శక్తీనాం వామపార్శ్వేషు దృష్టివిస్తారమాత్రకం.

తా. ఈశ్వరదృష్టికి నూరుదండములు, విష్ణుపృష్ఠమునకు 30 దండములును, శక్తివామపార్శ్వము పూర్తిగానున్నా దృష్టిదోషము గాన విడువవలయును.

## దండమానము

శ్లో. చతుర్వింశత్యంగుళైస్తు హస్తమానం ప్రచక్షతే ।
చతుర్హస్తోభవేద్దండః క్రోశస్తద్విసహస్రకం.

తా. ఇరువదినాలుగు అంగుళములు ఒకహస్తమనియు నాలుగు హస్తములు ఒకదండ ప్రమాణమనియు రెండువేలదండములు ఒక క్రోశమనియు నెరుంగవలెను.

## ద్వారశూల

శ్లో. పరకోణైః పరద్వారైః పరస్తంభైః పరద్రుమైః ।
కూపవృక్షాది భిశ్చైవ కథితం గేహం దర్శకం ॥
కోణాద్భ్రమ కూపకర్దమతరుద్వ్యాస్తంభాదే నేక్షితం ।
సద్మోచ్చద్విగుణాదకాంత రథవేధేన దోషఃఖల.

తా. తన సింహద్వారమునకు పరాయియింటియొక్క కోణము ద్వారము, స్తంభము, వృక్షము వగైరాలున్నా నూయి, వృక్షము, బురదగుంట, ధ్వజస్తంభాదియొక్కయు దేవాలయములయొక్కయు వేధనాశనముచేయును. మరియు వీధిశూలకు తన ఇంటియొక్క ఉన్నతమునకు రెట్టింపు ఎదుటగా విడవగా దోషములేదని అభిప్రాయము.

## పరగృహసమాదిః

శ్లో. స్వగృహేస్తంభ శూలంచ అన్యగేహ సమంతథా ।
అన్యగేహ శిరోశూలా వర్జయేన్మను రబ్రవీత్.

తా. స్వకీయగృహముయొక్క స్తంభవిరళము, పరగృహముతో సమమున్నా పరులయింటి వెన్నుపోటున్నా కూడదని మనుబ్రహ్మ వచనము (అనగా పిచ్చుట పరగృహముతో సమానసారులు ఉండరాదనియు జ్ఞాతులయొక్క తారును ఆవశ్యకమనియు అర్థాత్సిద్ధము.)

## నిందితావులు

శ్లో॥ ఊషరే గ్రామమధ్యేచ ఛాయేచసురజాస్థవే।
శ్మశానేనిమ్న అవ ర్తేపీధిశూలాదిగ రసు।
గోగణేనిందిరాయాంచ కోణదేశేజలాస్థవే।
విషమశైత్యవర్గస్థే నవసేమ్బామిచ్ఛతా॥

తా. ఊషరక్షేత్రమందును, గ్రామమధ్యమందును, దేవతా స్థలములు, నీడలువర్తగొగలిగిన స్థలమందును, స్మశానమందును, పల్లపు ప్రదేశమందును సుడిగొట్టుట రంధ్రములు పడునట్టియు, వీధిశూల గల్గినట్టియు గ్రామగోగణములు నివసించునట్టియు, ప్రజలచే నిందింప బడునట్టియు, కోణపు దేశమును నీరునిలవగలిగి ఇవకలిగివట్టిచోటునన్నా ప్రవాహము వెళ్ళునట్టి ప్రదేశమందును, బేసికోణములుగల్గినట్టియు, వాస్తుశాస్త్రోక్తశత్రుక్షేత్రము, ఇతరమగునట్టియున్నా స్థలములయందు ఐశ్వర్యముకోరువాడు నివాసముచేయకూడదు గృహములు కట్టరాదు.

## సమసంఖ్య

శ్లో. గృహేదారుశిరోదాను కుడ్య పీటీంచద్వారజం।
గవాక్షాద్యానిర్యాతి సమసంఖ్యావిధీయతే।
శిరోగృహేచంద్రశాలే ఆయవ్యయధనాదికం।
నావస్యంఫలమాలోక్యం పూర్వేగృహపదేఫలం।
జ్ఞాతవ్యం సర్వతశ్చాపి విశ్వకర్మా బ్రవీదిదం.

తా. గృహమునకు దూలములు, వెన్నుబద్ద, అలమరద్వారా ములు, కిటికీలు మొదలగునవి సమసంఖ్యగా ఉండవలెను. మరియు మేడ, డాబావగైరాలకు ద్వారాదులు ప్రత్యేకముగా సమసంఖ్యయూ

మంచిది. అయాన్యాయధనాధిఫలములు వేరేగణితవిచారణ అనావస్య కము వాటియొక్కగణితము మొదటి కింది గృహగణితఫలమునే యెరుంగవలెనని విశ్వకర్మ చెప్పెను.

## వెన్నుపోటు

శ్లో॥ శిరోదారు సచేద్గేహే శూన్యో దోషో భిజాయతే।
శిరోదారున చేద్గేహే శూన్యో దోషోం జాయతే.

తా॥ గృహమునకు శిరోదాగు (వెన్నుబద్ద) ఉంచినవాటికే వెన్నుపోటుయుండును. వెన్నుబద్దలేని గృహమునకు వెన్నుపోటు లేదు.

## వెన్నుపోటు లేదు

శ్లో॥ చతుశ్శాలే రాజగృహే స్వగృహేనాస్తిసూలజం।
స్వగృహేస్థంభశూలంచ పరగేహసమంతథా।
జ్ఞాతవ్యం అన్యతశ్చ పిశిరోదార్వాది శూలకం:

తా॥ చతుశ్శాలివిషయమైన్ని రాజభవనములువిషయమైన్ని తమకు తమఇంటివెన్నుపోటువిషయమైనన్న దోషము లేదు. స్వగృహమందు స్థంభశూల (అనగా) పార్లుతప్పుట, పరగృహముతో సమానముగ్నా, పరులయింటి వెనుపోటు గ్నా దోషముగా నెరుంగవలెను.

## మధువల్మీకాదులు

శ్లో॥ మధువల్మీకి గృధ్రాణాంహాస్తే ద్విత్రిణిసాగర।
షాణ్మాసాభ్యంతరం గేహెసవిశేచ్ఛే(యమిచ్ఛతా।

గృహామధ్యేకరత్రిణిశాస్త్రసపాశికమాత్పతే ।
గృహే సంశాయ విశ్వకర్మా బవీద్వచః ।
పుణ్యాహవాచనే వాస్తుపూజశ్చాన్నదానతః ।
గృహదోషాః వినశ్యంతివాస్తుశాస్త్రే మహోదితం॥

తా. శేనెపట్లు, ఖాట్లలు, గద్దవాలులు, మొండిచేయిమొలచుట ఇవి కలిగిన మొకల కనుముగా 2-3-4-6 మాసములు గృహమును వర్జింపవలయును. గృహమధ్యమందును, ఆగ్నేయ, దక్షిణ వాయువ్య, ఉత్తరదిశలయందు దోష పదము. ఇట్టివి కలుగుట గృహమందు జరుగనున్న అరిష్టసూచకములు అని విశ్వకర్మ చెప్పెను. మరియు పుణ్యాహవాచనము, వాస్తుపూజశాంతి, అన్నదానాదులవల్ల తద్దోషనివారణమగును.

## త్రినాశనం

శ్లో. త్రిద్వారాశ్చ త్రిఖట్వాశ్చ త్రిదీపం త్రివటుస్తథా ।
త్రివైధవ్యం త్రిసన్యాసంతద్గృహం దుఃఖసంభవం॥

తా. గృహమందు మూడుద్వారములు, 3 మంచములు, 3 దీపములు, 3 రువటులు, 3 వైధవ్యలు, 3 సన్యాసులు ఇట్లుపుండుట ఆ గృహము దుఃఖప్రదమగును.

## నామనక్షత్ర ప్రాధాన్యత

శ్లో. దేశగ్రామ గృహాద్వార వ్యవహృతిద్యూతేషు ।
దానేమనస్సేనాశాకిణివర్గ సంగరపునర్భూ మేళకేనామభం,

తా. దేశ, గ్రామ, గృహాదినిర్మాణ విషయమందును, జ్యోతిష వ్యవహార సంపాదన, వ్యయ, హరణ. సేవ, శాకిని, వర్గ, భూమేథనాది అర్గలవిషయమందును, నామనక్షత్రము ననుసరించియే ప్రాధాన్యము.

శ్లో. నరాణాం నామబహుత్వానాం ఖ్యాతినామైవశస్యతే,
ఇతిరేషుచసర్వేషు నిష్ఫలః వాస్తుజం ఫలం.

తా. వాస్తువిషయమై నామనక్షత్రమును గ్రహించువిషయమై అనేకపేరులగలవానికి ప్రసిద్ధిగా వాడుకలోవున్న నామము ననుసరించే శాస్త్రవిచారణ చేయవలయును.

## జన్మనక్షత్ర ప్రాధాన్యత

శ్లో. వివాహే సర్వమాంగళ్యేయాత్రాయాంగ్రహగోచరే,
జన్మరాశేః ప్రధానత్వం నామతారాం నచింతయేత్॥

తా. వివాహాది సర్వమాంగళ్య విషయములయందును. యాత్ర, గ్రహస్థితి గోచారఫలములు వగైరావిషయములయందును నామరాశి నామనక్షత్రముల ననుసరించుటయే ప్రాధాన్యము.

## గణితావస్యకత

శ్లో. ఇష్టకానిర్మితే గేహేమృత్తికా నాంచలోష్టజా,
ఆయసాదారుజా చైవగృహేఽయాదీ విచింతయేత్,
లతాపత్రాదికానాంతు సద్యోఫలదకారిణీం ఆవస్యేచైవక ర్తవై
గృహేఽయాదీన్నచింతయేత్॥

తా. ఇటుకలు, మట్టి, రాళ్లు, గాతిసంబంధము, ఇనుమ ప్రాయ ప్రాయ సంబంధమగువాటిచే నిర్మింపబడు గృహములకు ఆయ, వ్యయ, ధనాదులు తప్పక విచారించవలయును. తీగెలు, ఆకులు మొదలగు వాటిచే నిర్మింపబడునట్టియు, ప్రస్తుతఫలితము కొరకు నిర్మింపబడు నట్టియు, విధిలేక తప్పనిసరిగా నిర్మింపవలసినవాటి విషయమైన ఆయ, వ్యయ, ధనాదులు విచారణ చేయ నవసరము లేదు.

## భిత్తిద్వార స్థాపనభాగాః

శ్లో. భిత్తింద్వాదశధాకృత్వా అంతరం సప్తమేవచ।
పంచమం బాహ్యదిగ్భాగం మధ్యేద్వారం వినిక్షిపేత్।

తా. గోడవెడల్పును 12 భాగములు చేయగా లోపలివైపునకు 7 భాగములున్నూ వెలుపలివైపున 5 భాగములున్నూ కాగా మధ్య యందు ద్వారమును ఉంచవలయును.

## కూప భేదములు

శ్లో. ద్వారహీనోభవేత్కూపః ద్వారేణైకేనవాపికా,
నైకద్వారాపుష్కరిణీ దీర్ఘికా, కుల్యావిభూత
తోయాశ్చతటాకాః పరికీర్తితాః॥

తా. ద్వారము లేనిది కూపమనియు, ఒక ద్వారముగల (దిగుడు బావి) వాపి అనియు నాల్గువైపుల (దిగుడు మెట్లు) వగైరాగలది పుష్కరిణియనియు వెడల్పుకన్న పొడవు ఎక్కువగలది, దీర్ఘికా అనియు ఎప్పుడున్నూ నీరుఉండునది కుల్యయనియు నామములు.

## గృహపర్యాయ నామములు

శ్లో. విమానం, భవనం, హర్మ్యం, సౌధ, ధామ్ని, నికేతనం ।
ఆలయం, నిలయంచైవ ఆగారపదం, వస్తు, వాస్తుకం, క్షేత్ర
మాయతనంచైవ, మందిరం, విష్ణుకంపదం । సదనం,
స్థానమ ఖ్యంతు, పర్యాయాఖ్యాన పండితైః॥
అమరే॥ గృహాం, గేహో, దవసితం, వేశ్మ, సద్మ,
నికేతనం, నిశాంత వస్త్యసదన భవనా, గారం, మందిరం ।
గృహాఃపుంసిచ భూమ్న్యేవ నికాయ్య, నిలయా, లయాః

తా॥ ఇవిఅన్నియు గృహమునకు వాచక నామములు

## లగ్నచంద్రుడు

శ్లో. స్తంభప్రతిష్ఠా నవ బంధ కాలే గేహేచ చ క్రో శుభదో నరాణాం ।
ప్రయాణ కాలే ప్రథమ రుకాలే వివాహ కాలే యమ మూర్తవేవ॥

తా. స్తంభప్రతిష్ఠ, వ్రతబంధము, పీటపై వియయుక్తమై లగ్న చంద్రుడు ప్రాశస్త్యము, ప్రయాణము, గజస్నాల, వివాహకాలములందు యమ మూర్తిగా ఎంచదగినది.

## పురుషశంఖు నిర్ణయము

శ్లో. అష్టాశ్రంచతురశ్ర మవ్రణమృజుంచా నక్రమేవం విధం,
సర్వేషాంచవిశస్తిమాత్రమనధిః స్వర్ణాదిరత్నాన్వితం,
గంధాద్యైరభిపూజితం శుభదినేశం కుంభ్యానేన్మంగళై॥

తా. పండ్రెంతు అంగుళముల పొడవు (అన్నివర్ణములవారికిన్ని సమానము. మరియు బ్రాహ్మణులకు 18 అంగుళముల పొడవున్నూ క్షత్రియులకు 16 అంగుళములున్నూ, వైశ్యులకు 14 అంగుళములున్ను శూద్రులకు 12 అంగుళముల పొడవున్నూ వుండవలయునని శాస్త్రాంతరము) గలిగిన ఆ శంకువును 3 వంతులుగానున్న మొదటివంతు 8 పలకలున్నూ, మధ్యవంతు 4 పలకలున్నూ, చివరవంతు పలకలులేక లింగాకారముగానున్నూ ఉండవలయును. అట్టిశంకువును గంధాదులచే పూజింపబడి రత్నాదులచేకూడివుండినకర్తయందు స్థాపనశుభ ముహూర్తమందు చేయవలయును (ఇది పురుషశంకు)

## స్త్రీశంకులక్షణము

శ్లో. పూర్వభాగం త్రికోణంచచాతుర్భాగంతు మధ్యమం,
అంత్యమష్టమిదం భాగంచతుదన్శ్యాంగుళంస్త్రియః॥

తా. చివరవంతు 3 కోణములున్న మధ్యభాగము 4 కోణములున్ను, అంత్యభాగము 8 కోణములున్ను గలిగి 14 అంగుళముల పొడవుగలిగి ఈప్రకారము స్త్రీశంకుఉండవలయునని శాస్త్రముసిద్ధము.

## స్త్రీపురుషశంకుల ఉపయోగము

శ్లో. పుంసాంపురుషశ్శంఖుః స్త్రీణాంస్త్రీశంకు రిష్యతె, ఉభయోః
మిధునం స్థాప్యలం, దక్షిణేస్త్రీ నపుంసకే॥

తా. పురుషులకు పురుషశంకువును, స్త్రీలకు స్త్రీశంకువున్నూ, దంపతులకు 2 శంకువులున్నూ స్థాపించవలయును, స్త్రీ నపుంసకులకు దక్షిణమున సాపించవలయును..

## ఆరంభదిశ

శ్లో. మధ్యమే దేవతాగారే ఈశాన్యంమనుజాలయే,
సాతుసానాంతు నైఋత్యాం ఆరంభంశ్శ్యతేసదా॥

తా. ఆరంభాదులు దేవతలకుమధ్య ప్రదేశమందును, మనుష్యులకు ఈశాన్యదిశయందును, రాక్షసులకు నైఋతిదిశయందును ఆరంభించుట శ్రేయస్కరము.

## శంకుజాతి

శ్లో. దేవాలయే శిలాశంఖుః నృాణాందారుమయంతథా,
శంకుస్థాపంశిలాన్యాసం, స్థంభస్యారోపణంతథా,
ఆరంభస్వర్ణరత్నాద్యాః, నృాణాంసౌఖ్య ఫలప్రదా,
ఇతిప్రోక్తమయబ్రహ్మా దేశకాలాదిచింతయన్॥

తా. దేవాలయాదులకు శిలాశంఖువున్నూ, మనుష్యులకు మ్రానుచే చేయబడినట్టిదియూ నగు శంకువులను ఆరంభకాలమందు స్థాపించవలయును. మరియును శిలాన్యాసము, శంకుస్థాపన, స్థంభప్రతిష్ట స్వర్ణరత్నాదులచే ఆరంభమున్నూ, ఇట్టివిచేయుట మనుష్యులకు సౌఖ్యము వాస్తుశాస్త్రోక్త ఫలప్రదమున్నూ అగు దేశకాలాదిచింతన ఎరింగి మయబ్రహ్మచే చెప్పంబడినది.

## వృక్షశాల ఫలము

శ్లో. తరువేధం విజానీయాద్యది ద్వారముఖేస్థితం,
కుమారమరణం ప్రోక్తం నానారోగశ్చజాయతే॥

తా. సింహద్వారమునకు ఎదురుగా వృక్షముండుట తరువేధ (వృక్షశూల) అని అందురు. అట్లుండుటవల్ల ఫలము, సంతాన నష్టము, వంశనాశనము, నానారోగ బాధలున్నూ గలుగును.

## శల్యవిచారణ

శ్లో. జలాంతం ప్రస్తరాంతం వాపురుషాంత మథాపివా,
క్షేత్రం సంశోధ్య చోద్ధృత్య శల్యం సదనమారభేత్॥

తా. శల్యపరీక్ష, జలముపడునంతవరకుగాని, పకరంగుమట్టు (పొర) తేరడమువరకుగాని లేక పురుషప్రమాణమువరకూగాని శల్య శోధనచేసి గృహారంభము చేయవలయును,

## పురుష ప్రమాణము

శ్లో. పంచారత్నిర్దశ హస్తః వింశతిశతాంగుళః పురుషః॥

తా. పురుషప్రమాణమనగా 5 పిడికిలిమూరలు లేక 10 వితస్తులు (వితస్తిఅనగా 12 అంగుళములు) లేక 120 అంగుళములు.

## స్థలంలో నీళ్లుపారుదల

శ్లో. పూర్వప్రవాహో వృద్ధికరో నరాణాం తథోత్తరేచైవ ధనం దదాతి,
అర్థక్షయం పశ్చిమతః ప్రవాహః మృత్యుప్రదో దక్షిణతో ప్రవాహః

తా. లోగిలియందలి నీరుపారుదల తూర్పుదిశకువెళ్లుట వృద్ధి ప్రదమును ఉత్తరముగావెళ్లుట ధనప్రదమును, పడమటదిశకు ధనక్షయమున్నూ, దక్షిణదిశకు నీరుపోవుట మృత్యుప్రదమున్నూ నిచ్చును.

## లోగిలియొక్క ఎత్తుఫలం

శ్లో. స్యాదుల్నతిః పూర్వ్యాం శేషగాణాం స్త్రాధనం
దక్షిణభాగతుంగే. క్షయోధనానాం వినత్రేపతీచ్యాం
ఉచ్చైర్భిర్నా శోధ్వవన త్వరేతు॥

తా. లోగిల (వెన్ను) వగ్గగాఎత్తు పడమటఉండుట శ్రేయస్కరము. క్రమముగా పడమటనుండి దక్షిణ, తూర్పు, ఉత్తరములు పల్లముగా నుండుట మంచిది.

## స్థలోన్నత ఫలం

శ్లో. వాస్తూపయోగభూమిస్తు దక్షిణేపశ్చిమేతధా,
ఉన్నతం సర్వసౌభాగ్యం ఇతరేచమృతిప్రదం॥

తా. గృహభూమి దక్షిణ పశ్చిమముల ఎత్తుగానుండుట సౌభాగ్యప్రదము. అదే ప్రకారము తూర్పుఉత్తరములఉండుట మృతిప్రదము (అనగా తూర్పు ఉత్తరములు పల్లముగా నుండవలయును).

## గృహక్షేత్ర భాగము

శ్లో. షడ్భాగంతు గృహక్షేత్రం పైశాచం ప్రథమంత్యజేత్,
ద్వితీయంపృష్టభాగంస్యాత్ తృతీయంతు గృహాంస్మృతం,
చతుర్థేచప్రపాంకుర్యాత్ పంచమ్యాం కూపకిల్పనం,
షష్ఠ్యామారామ వృక్షాణిప్రాంగణం గధ్యతేబుధైః॥

తా. గృహమునకుగల భూమిని ఆరుభాగములగాచేసి అందు వెనుకనుండి ముందుకు, వెనుక 1 వ భాగము పిశాచభూమిగాను

విడువవలయును. 2 వది వెనుక పెరడుగాను, 3 వ భాగమునందు గృహమునున్నూ, 4 వ భాగమందు చలిపందెరయున్నూ, 5 వ భాగమందు నూయి యేర్పాటులున్నూ, 6 వ భాగమందుముందుభాగమున పుష్పవనమున్నూ నిర్మింపవలయునని పెద్దలు చెప్పుచున్నారు.

## వివాహ వేదిక

శ్లో. వృత్తాయతా హస్తచతుష్టయేన హస్తోచ్ఛ్రితం
మందిర వామభాగే, విచిత్రతాం స్తంభచతుష్టయేన
వివాహవేదిం ప్రవదంతితజ్ఞః॥

తా. వృత్తముగాను, పలకలతో కూడినట్టియు, నాలుగు హస్తములుగలిగి వకహస్తము ఎత్తుగలిగి, నాలుగు స్తంభములతో అలంకరింపబడినదిగాను వివాహవేదికగృహమునందు తూర్పు ఉత్తరదిశల నుండుట మంచిదని పెద్దలు చెప్పుచున్నారు.

## వెన్నుపోటు

శ్లో. దారుమధ్యేపతిం హన్యాదంతే పత్నీసుతం పరం,
శిరోదారువశాచ్చాలఫలం జ్ఞేయం బుధోత్తమైః॥

తా. వెన్నుపోటు, వెన్నుబద్దమధ్యను తగిలిన యజమానునకును వెన్నుచివర భార్యకును, వెన్నుమొదట సంతానమునకును నష్టము కలుగునని బుధులైనవారు చెప్పుచున్నారు (వెన్నుపోటు ఏ భాగమందు తగిలననూ దోషమేననిభావము)

## గృహే చిత్రలేఖన

శ్లో. వరాహశార్దూల శివాపృదాక వోగృధ్రాభిధోలూక
కపోతవాయసాః॥ సస్యేనగోదాది వకాదిపక్షిణో
విచిత్రితానో కరణేగృహేసదా॥

తా. పంది, పులి, నక్క, సర్పము, గ్రద్ద, గుడ్లగూబ, పావురము. కాకి, రాబందు, డేగ, బల్లి, తొండ, కొంగ వంటి చిత్రపులను వేయుటగాని, విగ్రహములను ఉంచుటగాని గృహమందు దోషప్రదము.

## భవంతి ప్రకారః

శ్లో. మాతృస్థానే చతుర్వాస్తు దక్షిణెపాదహీనకం, పూర్వేసార్ధ
త్రిహస్తంచ చోత్తరేపాదయాత్రికం, పూర్వాయతం
శ్రేష్టదంస్యాన్మధ్య మందక్షిణాయతం, ఇతిప్రోక్తమయ
బ్రహ్మచతుశ్శాలే విశేషతః॥

తా. చతుశ్శాలలయందు తూర్పుపడమరలు పొడవుండుట ఉత్తమమనియు, దక్షిణోత్తరములుపొడవు మధ్యమఫలమనియు, అందు పడమటగర్భము నాల్గుహస్తములును, దక్షిణగర్భము పాతికె తక్కువగా నాల్గుహస్తములు, తూర్పుగర్భము సగముతోగూడిన మూడుహస్తములును, ఉత్తరగర్భము పాతికతోగూడిన మూడు హస్తములనూ ఇట్లు క్రమప్రకారమగు తక్కువగర్భము కలిగి వుండుట శ్రేయస్కరమని మండువాఇండ్లవిషయమై మయబ్రహ్మచే చెప్పంబడినది.

## పారులు

శ్లో. భిత్తిదోషం పతిం హంతి దారుదోషం స్త్రీయంతథా।
ద్వారదోషం సుతం హన్యార్గవాక్షొ దేద్ధనం హరేత్।
స్థంభశూలేసర్వహానిః అసమేస్వాగృహేంఫలం.

తా. తన ఇంటివిషయమై సమముగాలేనిగోడ దూలము మొదలగువాని పారులుతప్పిన ఫలం చెప్పుచున్నాడు. ఎట్లనగా? గోడ పారు

తప్పిఁచో ప్రతినష్టమున్నూ దూలములు, గురుజులు, వెన్నుపారులు తప్పినచో స్త్రీ నష్టమున్నూ, ద్వారములపారుతప్పినచో సంతాననష్టమున్నూ, కిటికి, అలమర (బీరువా) లపార్లు తప్పినయెడల ధననష్టమున్నూ స్థంభవిరళమునకు అన్నివిధములనష్టమున్నూ గలుగును గాన (తమ ఇంటిపార్లుతప్పినదోషము పరాయియింటి నెనుపోటు సమముగా నెరుంగదగినది.)

## దూలమునకు అడ్డము వెన్నుకు నిడువునడచుట

శ్లో. దూఃత్రయాదిభవనః భయరోగంచజీవనం ।
దూలమధ్యంచగమనం శిరోదారుసమంతథా.

తా. మూడుమొదలగుబేసి దూలములగృహముయొక్క ఫలము రోగము, భయముగలుగచేయును మరియు గృహమందు దూలమునకు అడ్డుగానడుచుటయు, వెన్నునకు సమముగా (నిబ్బరముగా) నడచుటయు పైఫలములనే గలుగచేయును.

## ద్వారముపై గురుజువగైరా

శ్లో. గవాక్షద్వార పేటించద్వారమధ్యేసమంతథా ।
గృహదారు శిరోరుస్థంభం సామరణప్రదం.

తా. కిటికి, అలమారు, గుమ్మము మొదలగువాటిమధ్య (పైన) దూలముగాని వెన్నుబద్దగాని వాటిగురుజుగాని నిర్మింపబడెనేని మరణమునిచ్చును.

## గుణాధిక్య గ్రాహ్యం

శ్లో. మధ్యగృహేతిష్టతి సూర్యరశ్మి స్తస్మిన్న దద్యాత్ఫలమ్మ తదోషః।
శల్యాదిదోషోనగణాది దోషాస్సులతాశ నస్యాలమింవాద శేషం.

తా. ఏగృహాంతర్భాగమందు సూర్యరశ్మిప్రసరణో ఆగృహమందు శిల్పసంబంధమయినగాని, గణితసంబంధమయినగాని మరియేఇతరసంబంధమయినగాని దోషములను ఇవ్వనేరదు. ఎట్లనగా ? అశేషమూటసంఘమునకు అగ్నికణమువలె అన్నిదోషములను సంహారించును!

## గుణాధిక్య గ్రాహ్యం

శ్లో. బహుగుణాం లఘుదోషయుక్తం స్వల్పంభవనమేవ గృహాధికమిష్యతే
జలలవేనశిఖి బహుపాపవాన్ నశమమేతిగుణైరధికోయతః,

తా. గృహాదులయందు స్వల్పదోషములుగలిగినట్టియు బహుగుణములు గలిగినట్టియు గృహమును పరిగ్రహించవచ్చును. (అన్నియూ మంచిఫలములుగలుగుట దుర్లభము) ఎక్కువ అగ్నిహోత్రమందు స్వల్పజలము వినియోగముచేయలేనందున మంచిఫలములు ఎక్కువ గలిగినవాటినే గ్రహించవలయును.

## పంచ (విషయములు) పరిస్థితులు

శ్లో. దేశంచ కాలం స్థిత్యాచవయోవర్ణాని పంచచ ।
పరీక్ష్య వాస్తోవక్తవ్యం విశ్వకర్మమతే తథా.

తా. విశ్వకర్మయొక్క మతమేమనగా? 1 దేశము, 2 కాలము, 3 స్థితి, 4 వయస్సు, 5 వర్ణములనెడి పంచవిషయములను బాగుగా పరిశీలించి శాస్త్రము చెప్పవలయుననుట.

## గోడ మొదలగునవి పడినందున ఫలము

శ్లో. భిత్తిగృహవాటకీల స్థంభద్వారప్రపాతభంగేషు ।
తద్వాక్యవాటతోరణ కేతూనాంగృహపతేర్మరణం.

తా. గోడ, దూలము, గుమ్మము, స్తంభము, ద్వారము, తలుపు, తోరణము, జండావెదురు లేక పడిన, విరిగిన, చెడిన పగుళ్ళుటవంటివి కలిగినచో గృహయజమానునకు అపకారప్రదము.

## స్మశానమాంస ఫలము

శ్లో. శ్వసృగాలోథవా గృధ్రః కాకోవాయది మానుషః ।
స్మశానాన్మాంసమానాయ పురమధ్యే ప్రవేశయేత్ ।
నగరంపట్టణం వాపి గ్రామం వాయదివా గృహం ।
అచిరేణైవ కాలేన స్మశానం తద్భవిష్యతి॥

తా. కుక్క, నక్క, గ్రద్ద, కాకి లేక మనిషిగాని శ్మశానమందు మాంసమును తీసుకవచ్చి పట్టణము, గ్రామము లేక గృహమందు విడిచినట్లయితే అచిరకాలములోనే అది రుద్రభూమివలె పరిణమించును

## వాయసశాంతిః

శ్లో. అథాసంప్రవక్ష్యామి వాయసః ప్రవిశేద్గృహం ।
ప్రవిశేద్ద్వారతో గచ్ఛేన్మాసమేకంత్వివర్జయేత్ ।
ద్వారాంతరేయదా గచ్ఛేత్ షాణ్మాసంతు వివర్జయేత్ ।
దేవాలయే నృపాణాంతు గ్రామనాశో భవిష్యతి ।
గృహప్రవేశనే కాకో గృహశేష క్షయంకరః ।
శ్వానమార్జారతో గచ్ఛేద్వాయసః ప్రవిశేద్గృహంగృహ
స్థమరణం వింద్యాత్సర్వనాశో గృహేభవేత్ ఏతేషాందోష ।
జాతానాం శాంతింవక్ష్యే సమాగతకాం ॥క॥ 280

తా. కాకిదోషము చెప్పబడుచున్నది. కాకిగృహమందు ప్రవే శించినచోగాని, సంహద్వారమునుండి వెళ్ళినగాని ఒకమాసము గృహ

మును విడువవలెను. మరియు గృహమునంతటను తిరిగినచో 6 మాసములు విడువవలెను. దేవాలయము, రాజమందిరములందుండిన మహాదోషప్రదము. ఆ దోషము ఆ అధిపతికి చెందును. కాని గృహము ప్రవేశించుట వల్ల గృహమందు అనేకకష్టములు సంభవించును. మరియు కుక్క, పిల్లియు కూడ గృహమందు నష్టపరచుచున్న నవమాసములలో తగిన శాంతి చేసుకొనవలయును.

## కపోతశాంతి

శ్లో. ఆరోహేత్తు గృహంయస్యకపోతా వా ప్రవేశయేత్ .
స్థానహానిర్భవేత్తస్య యస్యాన్యనర్థపరంపరా ।
దోషాయునిధనాద్యైవ దరిద్రాయాశివాయచ ।
తచ్ఛాంతిశ్చ ప్రకర్తవ్యాజపహోమవిధానతః ।
పింగలస్య సర్వేష్వేవం మధువల్మీకిణోరపి ।
సంపూర్ణమందిరే హానిఃస్యాన్న్య సత్యనిమంగళం ।
ప్రాకారేషు పురద్వారే ప్రాసాదాద్యేషు వీథిషుతత్ఫలం ।
గ్రామనాథస్యసీమ్ని సీమాధిపస్యచ ।
శాంతికమాన్ ఖిలంకార్య పూర్వోక్తైవ విధానతః. శాం॥క॥

తా. పావురము గృహముమెక్కిన గృహమందు నివాసముండినా పావురముయొక్కధ్వని గృహమందు వినుటయు, తేనెపట్టు పుట్టలు, గ్రద్ద ఇటువంటివిగలుగుట, స్థానహాని, చిక్కులు, మరణములు, దరిద్రములు, అమంగళములు మొదలగునవి గలుగును. ప్రాకారము, పురద్వారము, ప్రాసాదము మొదలగువాటియందు గలిగినఫలము వాని అధిపతులు అనుభవించుదురు. గృహమందుగలిగిన గృహనివాసులు అనుభవింతురుగాన శాస్త్రోక్తప్రకారము శాంతిజరిగించుకొనుట శ్రేయస్కరము.

## మొండిషము

శ్లో. గృహేపశ్చిమ దిగ్భాగే రావణహస్తజాయతే ।
తద్గృహంనాశనం చైవపహాణ్మాస దోషవర్జితః.

తా. గృహంమ పడమటిభాగమందు రావణహస్తము మొలచుట దోషప్రదముగాన 6 మాసములు విడువవలయును.

## రావణహస్తలక్షణము

శ్లో. దుర్గంధః కాలవర్ణః రక్తంచైవయుతోత్తరః ।
రావణేహస్త సాక్షేయాగృహే మృత్యుకరంభవేత్.

తా. దుర్గంధము, నలుపువర్ణము, రక్తముతోకూడి హస్తాకృతిగానుండునది రావణహస్తమనబడును. అట్టిదిగలుగుట మృత్యుప్రదముగాన గృహమును విడువవలయును.

## గృహము కుక్కయొక్కటి

శ్లో. శ్వానంచయమ దిగాచేద్గృహం దుఃఖసంభవం ।
కర్ణచ్ఛేదేదోషహారం అన్యస్థానేశుభంభవేత్.

తా. కుక్క ఇంటియొక్క దక్షిణదిశయొక్కవమొడల ఆ ఇంటియందు దుఃఖము సంభవించునుగాన ఆ కుక్కయొక్క దక్షిణ (కుడి) చెవిని తీసివేయుటవల్ల తద్దోష నివారణమగును.

## శుభకర్మానంతరం గృహారంభః

శ్లో. గృహారంభమేవర్షే వర్షేనర్ధమేవవా ।
వాస్తుకర్మనకుర్వీత కుర్యాచ్చేద్ధన నాశనం.

తా. గృహమందు వివాహము య్ఙనం॥రంలో లేక వత్సరభేదముగల 6 మాసములలో నూతనగృహారంభ ప్రవేశమరమ్మతులు వర్జ్యాలుచేయుట దర్రిద్రప్రదము.

## ద్వారాదులు నిలుపుట

శ్లో. దారుశూల్తేశేణి కోణేగర్భమధ్యే గృహాంతికే।
ద్వారంగవాక్షపేటించ నన్యసేద్భూతిమిచ్ఛతా.

తా. దూలములు, శ్రేణులు, గురుజులు వీటిక్రిందను కోణస్థలమునందును, గృహగర్భమధ్యమందును, గృహచివరిభాగములందును. ద్వారము కిటికి, అలమర మొదలగునవిఉంచుట శ్రేయస్కరముగాదు.

## కర్తరిలోచేయదగ్గ కార్యములు

శ్లో. మౌంజీబంధంవివాహంచ ప్రవేశేయజ్ఞకర్మణి।
భరణీ కృత్తికాచైవనదోషాన్మంద పాదిషు

తా. ఉపనయనము, వివాహము, నూతనవధూప్రవేశము, యజ్ఞకర్మలు ఇవి సూర్యుడు కృత్తిక, భరణినక్షత్రములయందుండినను (కర్తరి) కర్తరిదోషములేదు.

## కర్తరియందు చేయదగని కార్యములు

శ్లో. వత్సచ్ఛేదనవలాలః కృషిత్సృణం బీజాచ భూఘాతనం।
గ్రామారంభ గృహప్రవేశ వనితాసంభోగ శయ్యాసనం।
క్షౌరారామతటాకకూప శకటస్వారోహ దేవాలయే
సూర్యేవహ్నిభ సంస్థతేషుదివసే కర్మాణితే వర్జయేత్.

శ్లో. యామ్యస్యాగ్రం చోత్తరం కృత్తికాయాం కృత్స్నం ।
బ్రాహ్మీపాద అద్య స్తథైవ సూర్యేతిష్టత్యేషు ।
ధిష్ణ్యేషుమాసం గేహారంభ స్తత్ప్రవేశో వివర్జ్యం.

## శంకువు కదలింపబడితే

శ్లో. కృతేభిన్నేచయస్థూణె యద్వాపత్యేసమారుతే ।
తస్మిన్నాశోభ వేత్క్షిప్రంగాత మన్యచోయథా ।
ఛేదనే ఛేదనం యాంతి ఛేదనేబంధు ఛేదనం ।
వేదనం భయముగ్రంచ చవితేచార్థనాశనం.

తా॥ శాస్త్రోక్తముగా శుభముహూర్తమునందు స్థాపించబడిన శంకు స్తంభ ప్రతిష్టాదులు, పశ్వ్యాదులు కూర్చుండినను, కదలింపబడినను, భిన్నమయినను, పైకితీయబడినను చోరాపహృతమయినను గృహపతికి మరణప్రదము. ఛేదింపబడితే ఛేదనఫలమును, ఛేదింపబడితే బంధుఛేదమును వేధింపబడితే భయము ఉపద్రవములున్నూ, చలించబడితే ధననష్టమున్నూ, పైకితీయబడితే కలహప్రదమున్నూ, శంకాదులుచేత దీయబడితే భ్రష్టత్వమున్నూ గృహపతికిగలుగుననిఫలము.

మరియు

శ్లో. వల్మీకోదరతస్కరైచ్ఛ ఖననేరుత్పాటుతేకీలకే ।
తద్గేహంవిలయం ప్రయాతిచపలం తూలం యథా వాయునా ।
తస్మాత్తద్గృహస్తునాథ మచలం యస్థాపయత్పూర్వ ।
వత్కృత్వావాస్తుబలిం యథోక్తవిధినాయాతే స్వఖుత్వేవిధా.

తా. శంకుస్థాపనాదులు జరిగినపిమ్మట వాటిపైన పుట్టలు లేచినగాని, దొంగలచే త్రవ్వబడినయెడలగాని, కదలింపబడినగాని, గృహ

పతికి అనేకవిధములగు నష్టములుకలుగును గాన అట్లుజరిగినయెడల తిరిగి మంచిముహూర్తమందు శాస్త్రోక్తప్రకారము స్థాపనచేసి భూత బలి (అన్నదానము) చేయవలయును. మరియు శంకుస్థాపనాదులు జరిగినపిమ్మట 27 రోజులలోపల ఆ గృహసంబంధమగు ఏ పనులుగాని చేయక ఉపేక్షించుట జరిగినచో తిరిగి ఆ నక్షత్రమునకు చంద్రుడు వచ్చునుగాన దోషముగలుగును.

## శంకుస్థాపనకు కాని సమయములు

శ్లో. వృద్ధాక్షయేవ్యాధి భయె రాజాటంక రజస్వలె ।
చారేక్ర్యారే దుర్నిమిత్తే శ్రాద్ధేమాసాంతికేతథా ।
త్యాజ్యేశంకుంవినిక్షిప్యల భేన్మృత్యుం మనోర్వచః.

తా. తిథి వృద్ధిక్షయాదులయందును, రోగగ్రస్తులగానున్నపుడును, భయవిహ్వాలులైనపుడును రాజాటంకముగలిగినపుడును భార్య వెలుపలగానున్నపుడును (గర్భిణిగానున్నపుడును) తనకు గ్రహస్థితి బాగుగాలేనపుడును, దుర్నిమిత్తములగు దుశ్శకునములువస్తూరాగలిగినపుడును, జాతాశౌచ మృతశౌచములయందును, శ్రాద్ధదినములయందును, ఉపద్రవాదులు (భూకంపాదులు) గలిగిన ... అమావాస్య సమీపమందును, వర్జ్యసుడియలయందును శంకుస్థా ..దులుచేసినేని మృత్యువునుపొందుదురని మనువచనము.

## దక్షిణబంగాళా

శ్లో. ఏకభిత్తిషు సంబద్ధంకా..మెర్యో గృహద్వయం
యమతుల్యంతదానయం గృహేమృత్యుభయం భవేత్.

తా. వక్కగోడమీదగా కట్టిన రెండుగర్భములద్విశాల(ఢబ్బింగళా) యమగేహమనబడును. అందు మృత్యుభయములు కలుగు చుండును.

## అతిఫలం

శ్లో. అత్యుచ్ఛ్రయంచో రభయం అతిహ్రస్వంక్షుథాభయం।
విస్తారాత్యంతమరణం సంక్షిప్తేచరుగాద్భయం.

శ్లో. అతిదర్ఘేషు తాలంకా అతిమానేన కౌరవాః।
అతిదానేబలిర్వ్యద్ధః సర్వత అతిగర్హితం.

తా. గృహము అతిఎత్తైనదగుటవల్ల చోరభయమున్ను, అతికురుచ అవుటవల్ల దరిద్రమున్ను, అతివెడలపువల్ల మరణము వ్యయమున్ను, అతిసన్నదగుటవల్ల రోగభయాదులున్నూ గలుగును.

## దూలములవేసే క్రమము

శ్లో. పూర్వాగ్రం యోజయేద్దం శము త్తరాగ్రమథాపివా।
దక్షిణేపశ్చిమేమూలం యోజనీయం విదుర్బుధః.

తా. దూలములు మొదలగునవి వేయునపుడు తూర్పు, ఉత్తరములకు చివళ్ళను, దక్షిణ పశ్చిమదిశలయందు మొదళ్ళను ఉండునట్లు వేయవలయునని మనుబ్రహ్మ పలికెను.

## శేషాంకేన ఫలంజ్ఞేయం

శ్లో. గుణకాభాజకానాంచ శేషాంకేన వదేఫలం।
శూన్యశేషభాగ సంఖ్యాత్ఫలంజ్ఞేయం సదాబుధైః.

తా. క్షేత్రీకృతపదమందు గుణకార, భాగహారములవల్ల నుండి వచ్చిన శేషసంఖ్యవల్లనే ఫలములు తెలియువలయును. సున్నశేషము వచ్చినప్పుడు భాగించే సంఖ్యవల్లనే గలుగుఫలములను ఎరుంగవలెను.

## ధనములు పండ్రెండు

శ్లో. పిండాష్ట గుణితశ్చాత సూర్యైశ్చాపి విభాజితం।
అవశిష్టంభ వేద్రవ్యం తత్తనామ్నా బ్రవీనిదం.

శ్లో. వస్త్రాణి శస్త్రాణిచ పుస్తకాని ద్రవ్యాణి ధాన్యాని వసుంధరాశ్చ
కుటుంబవిద్యా పశువాటుకాశ్చ భాండాని భూషాశ్చ
ధనానిద్వాదశ.

తా. గృహపిండమును 8 చే గుణించి 12 చే భాగించగా వచ్చు శేషసంఖ్యలవల్ల క్రిందివిధములగు ధనములు 12గా నెరుంగవలెను. 1 శేషమువస్త్రములు, 2 ఆయుధములు, 3 పుస్తకములు, 4 ద్రవ్యము 5 ధాన్యము, 6 భూములు, 7 కుటుంబము, 8 విద్యలు, 9 పశుసంపదలు, 10 వాటికలు (గృహములు) 11 భాండాదులు, 12 వస్త్రములు, ధనమునామ్న ఇట్లు 12 విధములగు ధనములు.

## రుణమును (ఖర్చు)

శ్లో. క్షేత్రఫలంత్రిశఘ్నం అష్టభిస్తుహరేత్క్రమాత్
అవశిష్టంవ్యయంజ్ఞేయం భోగోనామరుణస్తథా.

శ్లో. దాసీ, భోగ, స్నుశో, బంధు, వసు, వ్యాపార, రాజసు
నానామూన్యా ద్రవ్యహానిః భోగంచైవయుతో గృహే.

తా. క్షేత్రీకృతఫలమును 3 చే గుణించి 8చే భాగించగా వచ్చు శేషసంఖ్యవల్ల ఫలములు తెలియవలెను. దీనినే ధనము, వ్యయము భోగము అని పర్యాయపదములు వాడుదురు. ఎట్లనగా? శేషము దాసదాసేభ్యాదులు 2 భోగము, 3 సుతులు, 4 బంధువులు, 5 వస్తువులు, 6 వ్యాపారము, 7 రాజకీయము, 8 అనేకవిధములుగానున్నా వ్యయమగును. అయినను భోగములతో కూడివుండును.

## గృహమందు భోజనపద్ధతి

శ్లో. ఆయుష్కామః ప్రాఙ్ముఖః కీర్తి కామో దక్షిణాముఖః
తృప్తి శ్రీకామః ప్రత్యఙ్ముఖః, పితృత్వంవినానో దుఙ్ముఖః
కదాచన జీవాన్మాతృకో జీవధన్యతరో నాదక్షిణాభిముఖో
నైవ కదాచన॥

తా. ఆయుష్కాములు తూర్పుముఖముగా భోజనము చేయవలయును కీర్తికాములు దక్షిణముఖముగానున్నా, ఐశ్వర్యకాములు పడమటముఖముగాను భోజనముచేయవలెను. శ్రాద్ధకర్మలందుగాక మరెప్పుడునూ ఉత్తరముఖముగా భోజనముచేయకూడదు. తల్లి తండ్రులు జీవించివున్నవారుగాని తల్లిగానితండ్రిగానిజీవించివున్నవారును దక్షిణముఖముగా భోజనము చేయకూడదు.

## శయన పద్ధతి

శ్లో. స్వగృహేప్రాఙ్ముఖం శయ్యాచ్ఛ్వా సురేపక్షి రాశిరః ।
ప్రత్యఙ్ముఖః ప్రవాసేచ నకదాచిదుదక్శిరః ।
తృణౌదేవాలయేచైవ పాషాణౌచైవ పల్లవే ।
అంగణే వ్యాపదేశేతు మధ్యభూమిగృహస్యచ రిక్తభూమే

స్మశానేచ వృక్షమూలే చతుష్పథే గృహద్వారశిరోద్వార
సమేవోచ్ఛిష్టసన్నిధౌ మాతా వా భగిని వా పితృభార్యాన్యస్త్రీ
యోషివా.

చందనంచాను లిప్త్వాంగధృత్వాపుష్పాణి దంపతి
తాంబూలచర్వణం కృత్వా ప్రదీపె మైథునంచరేత్
దీపేనష్టేతుయత్సంగః సంప్రాప్నోతిసచోయద్రి
యావజ్జన్మ దరిద్రత్వం సంతతేర్నాత్ర సంశయః.

తా. స్వకీయగృహమందు తూర్పుతలగడగాను, అత్తవారింట దక్షిణతలగడగాను, ఇతరచోట్ల పడమటతలగడగానున్నూ పరుండవలయును. ఉత్తరతలగడగా ఎప్పుడునూ పరుండకూడదు. మరియు గడ్డియందును, దేవాలయము, పాషాణము, పల్లప్రదేశము, మార్గము ద్వారము, గృహమధ్యమము, ప్రక్కలేకుండగను, స్మశానము, వృక్షమూలము నాల్గుత్రోవలుకలసినచోటును, దూలమునకు, ఎవెన్నబద్దకును సమముగాను, ఉచ్ఛిష్టప్రాంతమందును, తల్లి పెరుస అక్కచెల్లెలివరుస, కుమార్తెవరుస, పరస్త్రీలయొక్కనున్నూ ప్రక్కను పరుండకూడదు.

దంపతులు చందనసుగంధద్రవ్యాదులచే పుష్పములచే అలంకరించుకొని తాంబూలాదులు స్వీకరించి మోహప్రేమ అనురాగవర్తనులై సుహృద్భావముతో దీపముయొక్క కాంతి బాగుగానుండగా మైథునాధిక్రియలు చేసుకొనవలయును. అట్లుగాక అంధకారమందు కలిగిన సంగమసంతానము (సంతతి) యావజ్జన్మమును దరిద్రమును పొందుదురు.

## నవగృహదీపము గోవుప్రవేశము

శ్లో. కృత్వానవగృహాం తస్మిన్దీపంధేనుచ వేశనం।
నకరోచ్ఛేత్గృహేభూతాః ప్రవిశ్యంత్యచిరేగృహే,

తా గృహనిర్మాణము అయినవెంటనే (పైకప్పు వేసిన వెంటనే) దీపమును, గోవును, ప్రవేశము నూకూడా జరిగించవలెను. అట్లుచేయరేని గృహమందు అచిరకాలములోనే భూతప్రేత పిశాచాదులు ప్రవేశించును.

## స్థలభోగదశ

శ్లో. గజశరర్తుయుగాశ్వి మహీనాద్వ్యసహితామఘవాది
దిశక్రమాత్ గృహపతేరభిధా పురదిజ్మతా
నవహృతాభవ నస్యడశాభవేత్.
అవర్గాదిశవర్ణాంతం స్వరాశ్యాః కథితాః క్రమాత్ ।
గజేష్వృర్తుయుగాస్సప్త భూమిమాయమాః బుధైః.

తా. అ క చ ట త ప య శ అను ఎనిమిదివర్గులకు తూర్పు మొదలగు 8 దిక్కులకున్ను ధృవాంకములు. 8 అవర్గ తూర్పునకున్ను. 5 క వర్గ ఆగ్నేయదిశకున్ను 6 చ వర్గ దక్షిణమునకున్ను, 4 ట వర్గ నైఋతికిన్ని, 7 త వర్గ పశ్చిమదిశకున్ను, 1 ప వర్గ వాయువ్యదిశకున్ను, 3 య వర్గ ఉత్తరమువకున్ను, 2 శ వర్గ ఈశాన్యమునకున్ను. స్వరాంకములు చెప్పబడియున్నవి గృహయజమానివర్గ ధృవసంఖ్యయు గ్రామవర్గ ధృవసంఖ్యయు, నివాసభూమిదిశవర్గ ధృవసంఖ్యయున్ను మూడున్నూకలిపి 8చే భాగించగా శేషసంఖ్యవల్ల దశలు తెలియవలయును.

శ్లో భాగోవిధుః కుజోరాహుర్జీవ స్సౌర్యిర్బుధాంశుజః ।
కేతుఃకవిర్దశాస్సామ్యఖేచ రస్యాదశస్యతే.

శ్లో ఉద్వేగచిత్తః పరిపూర్ణవిత్తో వహ్నేర్భయైభూతిజ్వరపీడితాఙ్గః
శాఖ్యాన్వితో రోగయుతస్సుఖాఢ్యో దుఃఖాన్వితః
సర్వసుఖాన్వితశ్చ॥

శ్లో. కూపాద్గేహాత్త డాగాన్ప దశాలిన్యా తథాపురాత్ ।
గేహోచ్ఛశుభదం స్థాసంసర్వ స్థానాచ్ఛు భప్రదమ్.

తా. 1 రవి 2 చంద్ర 3 కుజ 4 రా 5 గు 6 శ 7 బు 8 కే, 9 శుక్ర దశలు. శేషసంఖ్యవల్ల తెలియువలెను. అందు శుభగ్రహముల యొక్కదశల శుభప్రదములు అనగా శేషము 1 రవిదశఫలం స్థిరత్వము లేకుండుట 2 చంద్రదశపరిపూర్ణధనము. 3 కు అగ్నిభయము, 4 రా జ్వరాదిరోదబాధలు, 5 గు సౌఖ్యము భోగము, 6 శ రోగగ్రస్థత, 7 బు సుఖము, ధనికత్వమున్ను, 8 కే దుఃఖములు, 9 శు సర్వసుఖములు కలుగును. ఇట్లు దశాపద్ధతి కూప, గృహ, తటాక, పురవిషయములందు భోగదశఉండునది లేనిది తెలియదగును. మరియు గృహవిషయమైన్ని స్థలమునకు భోగముపట్టునది లేనిదివగైరా తెలియనగును.

## స్థలార్వణము

శ్లో. ఆయామవిస్తారయోరైక్యం గ్రామాక్షరసమన్వితం ।
చతుర్గుణం నామయుక్తం శివనేత్రేణభాజితం ।
ఏకేనభూమేర్జీవస్యద్వాభ్యాంతు సమతాభవేత్ ।
శూన్యేషుశూన్యమాప్నోతి శిల్పకేరళే.

తా. స్థలము యొక్కపొడవు, వెడలుపులకుకలిపి ఆకారాది గ్రామ ప్రథమాక్షరసంఖ్యయున్నూకలిపి నాల్గుచే గుణించి మరియూ నామప్రథమాక్షరసంఖ్యయున్నూకలిపి మూడుచే భాగించగావచ్చిన శేషము 1 జీవఫలము అనగా ఆయు రారోగ్య భోగభాగ్యములనిచ్చును 2 సమానము, 2 శేషము ఫలములేదు ఇట్లు తెలియవలసినది.

## మరివకపద్ధతి

శ్లో. గ్రామ స్వరం తిత్రదిశా ప్రమాణం నామాక్షరం ।
తత్ర గ్రహేస్సమస్వితం శైలైః గణ్యం శిఖశేదృగైశ్చ ।
సౌఖ్యంచసుప్తం చ మృతశూన్యమ్.

తా. గ్రామప్రథమాక్షరసంఖ్య, దినసంఖ్య, స్థలంయొక్క పొడవు వెడల్పులసంఖ్య యాజమానిపేరు ప్రథమాక్షరసంఖ్యయు, కలిపి 9 చేకలిపి 7చే గుణించి 4చే భాగించగా వచ్చుశేషము 1 శేషము సౌఖ్యమున్నూ, 2 సుప్తమున్నూ, 3 మృతమున్నూ, 4 శూన్యమున్నూ ఇచ్చును.

## గృహమధ్యే వృక్షముకూడదు

శ్లో. యదిస్వర్ణమయం వృక్షం గృహమధ్యే నరోపయేత్ ।
అజిరే తులసీవృక్షం రోపయేద ధనాశనం.

తా. బంగారముతో తులతూగునదైననూ గృహమధ్యమందు చెట్లను నాటకూడదు. పాపోపశమనముకొరకు తులసినిమాత్రము పెంచవచ్చును.

## గృహావశ్యకత

శ్లో. గృహస్థస్య క్రియాస్సర్వేవ సిధ్యంతిగృహంవినా ।
యత స్తస్మాద్గృహారంభ ప్రవేశసమయంబృహే.

తా. గృహస్థాశ్రమ ధర్మమందున్నవానికి స్వకీయ గృహము లేనిదే శ్రౌతస్మార్తాదిక్రియలఫలము సిద్ధించదు. అందువల్ల గృహారంభ ప్రవేశ అర్చనాదులు గృహస్థుతప్పక చూచుకొనవలయును.

## పరగేహ ఫలం:

శ్లో. పరగేహే కృతాస్సర్వే శ్రౌత స్మార్తక్రియాః ఫలాః ।
నిష్ఫలాః స్యుర్యతస్తాసాం భూమీశాః ఫలమశ్నుతే.

తా. తమకు ఇల్లులేక పరులఇంటియందు చేయబడిన శ్రౌత స్మార్తాది క్రియలఫలములు ఆపరగృహాధిపతులకే చెందుచున్నది. తానుచేసిన క్రియాఫలములు వృధాయగుచున్నవి.

## పాదచ్ఛాయలకు ఘడియలు

శ్లో. అహస్సార్ధాద్రి నేత్రోనం శిష్టంపాదయుతం హరః ।
వసుఘ్నంత్రి హృతం ఘస్రమానం హారహృతంఘటీ ॥

తా. తాను ప్రొద్దుగట్టెకి రోజునఉన్న పంచాంగములోగల దినప్రమాణ ఘడియాదులలో 27-30 తీసివేసి మిగిలినదానిలో తనకు వచ్చిన పాదచ్ఛాయలకు కలపవలయును. ఇది హారమనే పేరుగలది యగును. ఇది ఇట్లుంచి ఆవేళ దిన ప్రమాణఘడియాదులను 8-చే గుణించి 3-చే భాగించగా వచ్చు లబ్ధమును వెనుకటి హారమనేదానిచే భాగించగావచ్చిన ఘటకాదుల సరియగు పాదచ్ఛాయలకు వచ్చు ఘడియాదులు అగును.

## పాదచ్ఛాయలు కొలిచే పద్ధతి

శ్లో. పృష్ఠేస్థేర్కే సమభువిస్వచ్ఛాయాగ్రం నిరీక్ష్యచ ।
దక్షిణం పాదముధృత్య వామపాదార్ధతః పునః ॥

తా. సూర్యునకు వెనుక తిరిగి సరిగా నిలబడి సమానప్రదేశ మందు తన నీడయొక్క కొనకు గుర్తించి కుడిపాదమునెత్తి ఎడమపా

దముయొక్క సగము మొదలుగా అడుగులు పై గుర్తువరకూ లెఖించ వలెను. అరఅడుగు లేక పాతికఅడుగున్నా కూడా కలిపివిడువక గణించవలెను. ఇదియే పాదచ్ఛాయ లనదగును.

## వృత్తక్షేత్రమునకు పదంకట్టేపద్ధతి

శ్లో, వ్యాసేభనందాగ్ని హతేవిభక్తె ఖబాణసూర్యైః ।
పరిధిస్తు సూక్ష్మః ద్వావింశతిఘ్నే విహ్వాతేదశైలైః.

తా. వృత్తక్షేత్రముయొక్క వ్యాసమును (అడ్డకొలత)ను 398చే గుణించి 1250 చే భాగించగా బహుసూక్ష్మమగు (లోపాలేని) చుట్టు కొలతవచ్చును (లేక) వాసమును 22చే గుణించి 7 చే భాగించగా కూడా చుట్టుకొలతవచ్చును.

శ్లో. వృత్తక్షేత్రే పరిధిగుణిత వ్యాసపాదః ఫలం.

తా. పరిధి (అనగా) చుట్టుకొలతను వ్యాసంయొక్క 4 వ భాగంచే గుణించి తే వృత్తక్షేత్రముయొక్క వరకముచవ్చును.

## సింహద్వార బంధప్రమాణము

శ్లో. ద్వారాయతం ద్విభాగంస్యా ద్విస్తారం చైకభాగకం ।
ద్వారమాన మిదంప్రోక్తం ద్వారబంధ ప్రమాణతః.

తా. సింహద్వారము వెడలువునకు రెట్టింపుపొడవుపుండుట శాస్త్రసమ్మతము.

## 2వ పద్ధతి

శ్లో. గర్భపాదంతు వి స్తీర్ణం విస్తారం ద్విగుణంస్మృతం ।
ద్వామానమిదం ప్రోక్తం ముఖద్వారం ప్రశస్యతే.

తా. గృహగర్భముయొక్క 4వ వంతు సింహద్వారముయొక్క వెడలుపు వుండవలయును. వెడలుపునకు రెట్టింపుపొడవు వుండవలయును.

## తలుపు స్వయంగాపడితే ఫలం

శ్లో. స్వయమపిచకపాటోద్ఘాటనం వాపిధానం భయదమధికహీనం
శాఖయోర్వా విచాలె పురుష యువతినాశం స్థంభశాఖా
విహీనం భయదమఖలకాష్టాగ్రంయదాధఃస్థితంస్యాత్.

తా. ద్వారముయొక్కతలుపు దానికదేస్వయంగా తెరవబడితే గాని మూయబడినయెడలగాసి భయప్రదము. ద్వారకమ్మి, స్థంభములు వగైరాలు కర్రయొక్క మొదలు పైకినిచివరలు క్రిందకునూ తలక్రిందుగా అమర్చుట స్త్రీపురుషనాశము భయాదుల నిచ్చును.

## గృహమందు సూర్యరస్మిలేకుంటె ఫలం

శ్లో. దేవాలయం వాభవనం మఠశ్చభానోః ।
కరైర్వాయుభిరేవభిన్నం తస్మాలభూమే పరివర్జనీయం ।
ఛాయాగతా యస్యగృహస్యకూపె.

తా. దేవాలయము, గృగము, మఠము వగైరాలయందు సూర్యరస్మిగాని, గాలిగాని తగలనియెడల శుభప్రదములనివ్వవు. అటువంటివి విడువతగివవేను. ఇంటిచూరులోకూడా కూపముఉండుట శుభప్రదముగాదు.

## దొడ్డివైపుకు సింహద్వారము

శ్లో॥ పృష్ఠేతుణానంతరమేవ బాహ్యోద్గృహ ప్రవేశోవశుభం
కరోసా, గృహస్యపృష్ఠే యదిరాజమార్గ స్తదాదిభూమేర్న
హిపృష్టమీాత్యమ్. వా॥రా॥భ 65 ట.

తా. గృహముఖద్వారము దొడ్డివైపునకుఉండి వీధిలోనికి పృష్ట ముండుట (అనగా ముందుగా పృష్టదర్శనము) శుభమునివ్వదు. ఎదుట రాజమార్గముండియూ ముందుగా పృష్టదర్శినముకూడదు.

## జీర్ణగృహోద్ధరణ

శ్లో. జీర్ణంగేహంభి త్తి భగ్నంవిశీర్ణం దోషైర్యుక్తం
స్వర్ణనాగసద్యంత్రైః యంత్రైరాపీశిల్పి నానిశ్చయేన
పూజాంకృత్వావాస్తు దోషోనతస్య

తా. గృహము, జీర్ణమయి తెగాని గోడలు దూలములువగైరా కూలుట పడిపోవుటవంటివి. జరిగినవాటివిషయమైన కష్టములు దోష ములు కలుగజేయుటగాని ఉండువట్టివాటివిషయమై బంగారు, ఏనుగ దంతము యంత్రాదులువగైరా స్థాపించి వాస్తుశాంతి పూజయూచేసి శిల్పిని సంతోషపరచవలయును. అట్లుచేయుట శుభప్రదమునిచ్చును.

## గృహమందు గృహవ్యాధి ప్రవేశఫలం

శ్లో. శ్యేనః కపోతబక పేచక భాసగృధ్ర ఘ్భాల్లః
శృగాలమృగశూకర సింహకేశః
ఇత్యాదయోాధనహేరా భవనేప్రతిపాః
గేహం యదాకరకరాయది కంపతేవా.

తా. గృహమందు గుడ్లగూబ, పావురము, కొంగ, కాకి, గద్ద, నక్క, మృగములు, పంది, సింహము. కోతి, ఇటువంటివి ప్రవేశించుట దరిద్రపదము. మరియు గృహము కరకరయను శబ్దమువంటిది పలుకుటయు. కంపము (ఊగుట) న్ను ఆపదలిచ్చును.

## దోష భాగములు

శ్లో. ప్రాకారదేవభవనే నృపమందిరేచ చైత్యేధ్వజాదిషు
యథాద్భుతమేవదృష్ట ఇత్యాదికంసు దృఢమేవ
పతత్యకస్మాతద్భూపశేర్భయకరం గృహిణాం గృహోత్తం.

తా. ప్రాకారము, దేవభవనము, రాజమందిరములు, ధర్మచావుళ్లు, ధ్వజస్తంభములు, జండాలు ఇటువంటివాటికి ఉపద్రవములు కలిగినచోగాని, అద్భుతమగు విషయములు జరిగినగాని, మంచిదృఢముగానుండియు అకస్మాత్తుపడుట, పిడుగువంటివి పడుటవంటివి జరిగినచో వాటివాటికర్త (యజమాను) లకువచ్చు అరిష్టసూచకములుగా ఎరుంగవలయును. గృహములవిషయమై అట్లుజరిగినచో గృహమందున్నవారు యాజమానులకువచ్చే అరిష్టసూచకములుగా తెలియవలెను.

## సర్పం గుడ్లగూబ నివాసఫలం

శ్లో. ద్వారేగృహస్యాపి విశేద్భుజంగ స్తదా
వినాశంకురుతె గృహిణ్యాః తథైవదుర్గా
ప్రకరోతిసీదం రటత్యులూకోపి వినాశహేతుః.

తా. గృహద్వారముగుండా సర్పము ప్రవేశించినగాని గృహమందు సర్పము నివాసమున్నగాని భార్యామరణము సంభవించును.

అద్దేవకారము పక్షులుగాని, కాకిగాని గూడుపెట్టినను గుడ్లగూబ అర్పుటయు భార్యామరణము, స్త్రీజననష్టము సంభవించును.

## గృహముపైని నూనె రక్తవంటి వర్షఫలం

శ్లో. రోగాయతైలఘృత భక్తవసాదిధారా
దుఃఖంభవేద్గృహపతేర్యః రక్తధారా
వాద్యిత్రదీతనినదో భవనేవ్వకస్మాత్
సంజాయతే యదితదాకథ యత్యసౌఖ్యం.

తా. గృహముపైన నూనె, నేయి, మాంస, రక్తవంటివర్షము కురియుట ధారగలుగుట సంభవించెనేని దుఃఖములు సంప్రాప్తించును మరియు గృహమందు అకస్మాత్తుగా ధ్వనులు, గానము, మ్రోతలు ప్రతిశబ్దమువంటివి కలిగినచో అసౌఖ్యము ఆపదలువచ్చును.

## ఉపద్రవములు గలిగినచో చేయుదగినది

శ్లో. గృహేద్భుతం యదీతదాభవనం విహాయ
కుర్యాద్భవించ విధివద్ధవనం సురార్చాం
తద్వాస్తుశాంతి యతిదుర్బల దుఃఖితేభ్యో
దానందదాచ్ఛునివ సేద్భవనంసుఖార్థీ.

తా. ఉపద్రవములు సంభవించినగృహమును వెంటనే విడిచి పెట్టి వాస్తుశాంతియు హోమము, దేవతార్చన, బలిమొదలగు తత్తద్వ్యక్త ప్రకాశముచేసి శిల్పులను సంతోషపరచి బీదలకు, దుఃఖితులకు, యతులకు దానధర్మాదులుచేసి గృహమును ప్రవేశించి తిరిగి సుఖములను పొందుదురు.

## గృహస్థాపన మత్స్యయంత్రము

శ్లో. స్వర్ణేన రజతేనాపిపంచాఙుల ప్రమాణికం
యంత్ర పత్రవిరచ్యాథ సప్తకోణలిఖేత్పురం
వాదిక్షాంతాది బీజాని లేఖేత్కోణేషు తత్క్రమాత్
మధ్యేతుమత్స్య గాయత్రించలిఖేత్తతః
వర్గాణిచాష్టకోణేషు అధివాసత్రయంతతః
అష్టోత్తర సహస్రంచగాయత్రీ జపమాచరన్
శుభేలగ్నే చసంస్థాప్యం సర్వదోషహరంగృహే
ఇతిప్రోక్త మయబ్రహ్మ వాస్తుశాస్త్ర విశారదః

తా. వాస్తుశాస్త్ర విశారదుడైన మయబ్రహ్మ గృహస్థాపన మత్స్యయంత్రమును ఈ క్రిందివిధముగా జెప్పెను. వెండిచేగాని, బంగారుతోగాని చేయబడిగాని ఐదుఅంగుళములు చవుకముగలిగి 5 వంతులు గలిగి రేకుపైన పట్టవాకారముగీచి ఆ మధ్య 7 కోణములుగల యంత్రముగీచి ఆ కోణములందు "వ" మొదలు "క్ష" వరకుగల బీజాక్షరములనువ్రాసి ఆ మధ్య మత్స్యాకారమునులిఖించి పైన చుట్టూగల అష్టదిశలను అధికచటాదివర్గులనువ్రాసి అధివాసత్రయములుచేసి, గాయత్రిని 1008 సార్లు జపమాచరించి ఈ పవిత్రయంత్రమును గృహమందు శుభముహూర్తమున స్థాపించుట సర్వదోషములనుహరించి గృహవాసులకు ఆయురారోగ్యభోగభాగ్యములనిచ్చునని మయవాస్తునందు చెప్పియున్నాడు.

## గృహారంభ ప్రవేశాదులందు పూజాధానము

శ్లో. పూజ్యాసా కులదేవతాగణపతిః క్షేత్రాధినాధా స్తతః
వాస్తుర్థిక్పతయః ప్రవేశసమయె ప్రారంభణోధీమతా
ఆచార్యద్విజశిల్పినశ్చ విధివత్సంతోషయేచ్ఛిల్పినం
వస్త్రాలంకరణై ర్గృహంప్రవిశతాః సౌఖ్యాభ వేత్సర్వదా.

తా, గృహారంభ ప్రవేశాదులయందు కులదేవతలను, గణపతిని క్షేత్రపాలక అధిదేవతాదులను వాస్తుపురుషుని, దిక్పతులను పూజించవలయును. మరియు గురువులను, బ్రాహ్మణులను, శిల్పులను గౌరవించి సిల్పిని విధివిధానముగా వస్త్రాలంకార బహూకరములవగైరాలచే సంతోషపరచి సమర్పించి నమస్కరించి ఆశీర్వాదము పొందవలెను. అట్లుచేసేనేని గృహయజమాని గృహవాసులు ఆయురారోగ్యములు వగైరాలు ఎల్లకాలము పొందుదురు.

## అన్యజాతిశిల్ప ఫలం

శ్లో. అన్యజాత్యాన కర్తవ్యం కర్త భర్తకులక్షయం
ఆచార్యో విశ్వకర్తస్తు ఆదిబ్రహ్మ కులోద్భవః.

తా. విశ్వకర్మ ఆదియగు బ్రహ్మవంశజుడు పూజనీయుడును వాస్తుకర్మలకు ఆచార్యుడునూగాన యితరజాతివానిచేత వాస్తు శిల్ప సంబంధములగు కర్మలు చేయించరాదు. అట్లుచేయుటచే గృహకర్త ధర్మకార్యాదులు చేయించినకర్త నశించుటయుగాక వీరి వంశమున్నూ నశించు. వంశక్షయమగును.

## గుణాధికతర లగ్నం

శ్లో. గుణాధికతరేలగ్నే దోషాల్పత్వతరేయది,
గృహాణాం స్థాపనం తత్రక ర్తురిష్టార్థ సిద్ధిదం॥

తా. ఎక్కువ మంచిగుణములు గలిగినట్టియు, తక్కువ దోషములు మాత్రము గలిగినట్టు లగ్నమందు గృహస్థాపన, శంకుస్థాపనాదులు చేసినేని యజమానునకు ఇష్టార్థసిద్ధియు సుఖమున్నూగలుగును.

## ప్రతిష్టాదోష ఫలం

శ్లో. హస్త్యర్థహీనాకిర్త్తారం, మంత్రహీనాతుఋత్విజం,
శ్రియం లక్షణహీనాతు నప్రతిష్టానేరౌశిపుః॥

తా. ద్రవ్యహీనమగు ప్రతిష్టకర్తృనష్టమున్నూ, మన్త్రహీన మగుదో ఋత్విజనష్టమున్నూ, లక్షణహీనమగుచో అయిశ్వర్యము నున్నూ నష్టమగును. గాన ప్రతిష్టకన్న వేరే శత్రుత్వము లేదు. దేవాల యాది ప్రతిష్టాదులు శిల్పశాస్త్రోక్త ప్రకారముగా బహు జాగరూగ తతో శాస్త్రోక్త విధివిధానముగా జరుగవలయును.

## ప్రతిష్టా సమయఫలం

శ్లో. పూర్వాహ్నేచోత్తమంప్రోక్తం మధ్యాహ్నేమధ్యమంబుధైః,
సాయాహ్నేనమయా ప్రోక్తాస్వగృహేచాశుభేవిధౌ,
కదాచిన్నిశ్యపిప్రోక్తా ప్రతిష్టాచకృతేయుగే, కకాయుగే
తిదోషాయ ప్రతిష్టా నిశిమానవైః॥

తా. శంకుస్థాపన మొదలగు ప్రతిష్టలు, పగటుయొక్క- పూర్వాహ్ణమందు శుభప్రదము, మధ్యాహ్నమందు అశుభము, సాయంకాలమునందున్నూ కూడదని మయబ్రహ్మచెప్పెను. స్వకీయ గృహమందు అశుభాదులు కలిగినపుడును, తమకు తారాచంద్ర బలాదులు కుదరని ఎటువంటి ముహూర్తమందైననూ చేయగూడ దనియును మయబ్రహ్మచే చెప్పఁబడినది, రాత్రికాలమందు ఎప్పు డున్నూ చేయకూడదు, కృతయుగమందు రాత్రియందుచేయవచ్చునని అచ్చటచ్చట అప్పటికాలమందు ఉండెడిది. ఈ కలియుగమునందు రాత్రియందు శంకుస్థాపనాదులు చేయుట మిక్కిలి దోషప్రదములు.

## శుక్లకృష్ణ పక్షశుద్ధిః

శ్లో. వశిక్షపక్షశ్చంభ దస్సమస్తః, స్వదేవతత్రాద్యది నంవిహాయ
అన్త్యత్రిభాగం పరిహ్రృత్యకృష్ణ పక్షోపిశస్తః ఖలపక్షయోస్తు॥

తా. శుక్లపక్షమందు మొదటిపాడ్యమి మాత్రము విడిచి తతిమ్మ పక్షమంతయు ప్రతిష్టాదులకు శుభప్రదము, మరియు, కృష్ణ పక్షమందు అంత్యపంచకము (బ ౧౦ మి మొ॥ ల ౩౦ అమావాస్య పర్యంతము) గాక. అనగా బ ౧౦ మి వరకున్నూ ప్రతిష్టాదులకు శుభ ప్రదము నిచ్చునని బృహద్వాస్తుమాల॥

## భిన్న గణితము

శ్లో. కరమానాదధి కంచె త్తదాంగుళాని ప్రదాయహిత్వాచ
క్షేత్రఫలంగణితేన ప్రసాధయేదిష్ట సిద్ధ్యర్థం॥

వ్యా. యత్రహస్తాది గణనయాక్షేత్రఫలే క్రియమాణె
ఆయవ్యయ అంశకాది షుశుద్ధిర్నోపలభ్యతే తత్రాప్యం
గులాదికం నిక్షిప్యసంశోధ్యవా క్షేత్రఫలంసాధ్యం॥
తథాచభీమపరాక్రమః, కరమానాదిష్టగుణంనో
చెత్తదాంగులాని ప్రదాయహిత్వావా క్షేత్రఫలం
గణితేన ప్రసాధయేదిష్ట సిద్ధ్యర్థం॥

తా. హస్త (గజము) మానము వర్గైరాచే గుణించబడిన క్షేత్రఫలమునందు ఆయవ్యయ ధన, అంశమొదలైన ఫలములు మంచివి రాకుండనేని క్షేత్రీకృతపదమునందు అంగూళాదులు కలిపిగాని తీసివేసిగాని (భిన్నపదము) చేసి మంచిఫలములు వచ్చుకొరకు గణితమును సాధించవలయును.

## పాదవులోమాత్రమే అంగుళాదులు చేర్చవలెనని మరివక మతము

శ్లో. అభీష్టాంశాది సిధ్యర్థం తీ పెద్దైర్ఘ్యాంగుళాదికం॥
నవిస్తారే కదాచిస్యాద్విశ్వకర్మా ప్రవీదిదం॥

తా. ఆయవ్యయధనాదులు మంచివివచ్చుకొరకు గృహపాడవు నందు మాత్రమే అంగుళాదులకలిపి గణితము చేయవలయునుగాని వెడలువు 4 హస్తములలో అంగుళాదుల చేర్చుట తీయుట కూడదని విశ్వకర్మమతము (ఇది ఏకశాలా విషయము)

## శంకుస్థాపన ఎక్కడచేయువలయును

శ్లో. సంప్రార్థ్య స్థాపయేద్గేహే శంకుంవైభిత్తి మధ్యమె,
యద్దిఙ్ముఖోవాస్తు దేవస్తస్యాయే నాచాలక్రియం॥

తా. గృహముయొక్క గోడమధ్యయందు వాస్తుపురుషుని ధ్యానించి కదలని విధమున స్థాపించవలెను. అనగా తిరిగి కదపుట వంటిది దోషప్రదము, మరియు ఆ స్థాపనము వాస్తుపురుషుని దృష్టి యున్న ఎదుటగోడయందుగల నాభిభాగమందు అనగా (సింహద్వారము ఉంచుగోడయని అర్థము)

## ధ్వజ స్తంభము

శ్లో. స్తంభంస్యాత్షోడశం భాగం త్రిభాగం ఘాతసంసిధితం।
భాగార్థం మేఖలం కుర్యాదిత్యైతి స్తంభ లక్షణం॥

తా. ధ్వజస్తంభమును 16 వంతులుగాచేసి అందు మొదట మూడువంతు ఘాతము (పూడ్చునట్టివి) చివర 1½ భాగమున్న రమే ఖిలమున్నూ ఇట్లు ఉండులాగున ఉండవలయునని శాస్త్రము.

## గృహ దరిద్రయోగము

శ్లో. పరాజితాశ్చ ఖేటాశ్చ శత్రుక్షేత్రాశ్చనీచగాః,
యఃకర్యాద్గృహ ప్రారంభంలక్ష్మీ తస్యవినశ్యతి॥

తా. పరాజితులగు గ్రహములు, శత్రుక్షేత్రగతులగు గ్రహములు, నీచనుపొందిన గ్రహములు వీర్ల యొక్కబలముల నాధారము గైకొని గృహారంభము ఎవరుచేయుదురో వారిగృహము దరిద్రము ననుభవించును.

## 8 సం॥ రములలో నష్టయోగము

శ్లో. పాపమధ్యగతేలగ్నేనచ సౌమ్యాయుతేక్షితే,
అష్టమస్థేర్క పుత్రేచ అష్టవర్షాణి హాన్యతే॥

తా. గృహారంభలగ్నము పాపగ్రహమధ్యను పొందినట్టుదైయున్నను, శుభగ్రహములు దృష్టిలేకకూడుట లేనిలగ్నమందును, శివస్థానమందు శనివున్నలగ్నమందును ఆరంభించిన గృహము 8 సం॥ రములలో నష్టమునుపొందును.

## 5 సం॥రంలో నష్టయోగము

శ్లో. చరఋక్షేషు పాపేషువర్ణపోనబల స్తథా, పంచవర్ష మితేనాశనః, శంకుస్థాపనయోగతః॥

తా. చరరాసులయందును, పాపగ్రహరాసులు. పాపగ్రహము లున్న రాసులందును, వర్ణాధిపతి బలహీనమయిన ముహూర్తమందును ఆరంభించినగృహము 5 సం॥రములలో నాశనముపొందును.

## ఒక సం॥రంలో నష్టయోగము

శ్లో. ద్యూనాంబరేయద్యైకోపిపరాం తిష్ఠోగ్రహోగృహం,
అబ్దాంతః పరహస్తంస్యాత్కుర్యాచ్చే ద్వర్ణపోబలః॥

తా. 4, 7 స్థానములందును లగ్నమందునుగాని శత్రుక్షేత్ర శత్రునవాంశస్థుడను గ్రహమున్ననూగాని వర్ణాధిపతిగాని దుర్బలుడై యుండగా గృహారంభముచేసిన గృహము 1 సం॥రంలో పరహస్త యాతముగాని నష్టములు గలుగుటగాని సంభవించును.

## గృహం పరాధీనమయ్యే యోగము

శ్లో. ఏకశ్చేత్పర భాగగోదశయగోజాయాస్థితోవాగ్రహః,
తద్గేహం పరహస్తయాతమ ధవాతత్సద్మవేశాలయాత్॥

తా. గృహప్రవేశలగ్నమునకు ఒకగృహము శత్రువు అంశను పొంది 7-10 స్థానములయందుండెనేని ఆ గృహము పరాధీనమగును.

## అచిరకాలములోనే నష్టయోగము

శ్లో. దశాపతౌబలైహీనేనే వర్ణనాథేతిథైవచ,
పీడితతనే గతేసూర్యే శీఘ్రంతన్యవినశ్యతి॥

శ్లో. లగ్నేగేశశినిక్షీణే మృత్యుస్థానేచభూసుతే,
ప్రారంభః క్రియతేయస్య శీఘ్రంతద్ధివినష్యతి॥

తా. దశాపతి వర్ణాధిపతి బలహీనులుగానున్నను, సూర్యుడు పీడితతుఒగతుడగుచుండగాను, లేక లగ్నమందు క్షీణచంద్రుండుండగాను, 8 వ స్థానమందు అంగారకుండుండగాను, ప్రారంభించిన గృహము అచిరకాలములోనే అంతు నష్టములు సంభవించును.

## ఏ గ్రహము బలహీనుడగుటవల్ల ఏ విధముగా నష్టము సంభవించును?

శ్లో. రవౌగృహస్థాగృహిణీ శంశాంకో, ధనంసితే దేవగురౌచ
సౌఖ్యం వినాశమాయాంతి బలేవిహీనే నీచస్థితే చాస్తముపా
గతేవా॥ భౌమేన భ్రాతృవర్గాశ్చ, శనినాదాసరోగజం॥

తా. సూర్యుడు బలహీనుడగుచుండగా కట్టినగృహము, గృహయజమానియు, చంద్రుడు బలహీనుడగుచో భార్య (లేక స్త్రీజన) నష్టమున్నూ, శుక్రుడు బలహీనుడగుచో ధనము, భోగమువగైరాలున్నూ, గురుడు బలహీనుడగుచో సుఖము, సంతానమువగైరా నష్టము సంభవించును. అంగారకునివల్ల సోదరులు, జ్ఞాతివర్గము, భూమియు, శనివల్ల దాసదాసీజనము, రోగములు ఇట్లూహించదగ్గది.

మరియు

శ్లో. పాపః పాపయుతేక్షితోష్టమగతో పాపాలయస్థోథవా।
వర్గాచ్చేచ్ఛుభవీక్షితోష్టగుణతో హన్యాద్గృహస్వామినం।
క్షీణేందుశ్చషడష్టరిఃఫగృహాగశ్చేత్సన్నివేశాలయా
ద్ధన్యాత్కర్తృకళత్రమాసునివిశేల్లగ్నేవిశుద్ధేష్టమే.

తా. వకానొక పాపగ్రహము వేరొకపాపగ్రహముచే చూడబడుచున్నైననూ, పాపగ్రహముతో గూడియైననూ పాపగ్రహరాశిని

పొందియుండియైననూ ప్రవేశలగ్నమునకు 8వ స్థానమందుండెనేని వక సం॥రంలో ఆ గృహపతి మరణముపొందును. పాపగ్రహము శుభగ్రహముచే చూడబడుచూ 8ట నుండెనేని 8 సం॥రములలో మరణము పొందును. క్షీణచంద్రుడు ప్రవేశలగ్నమునకు 6_8_12 స్థానములందున్న శీఘ్రకాలములో భార్యామరణముపొందును. కావున 8వ స్థానమందు ఏ గ్రహమున్ననూ దోషమే.

## గృహరాజయోగము

శ్లో. లగ్నే కర్కాటకే జాతే గురుదినే చంద్రే సంస్థితే ।
నిర్మాణే భవనేపిజాతః పురుషో రాజా భవేన్నరా ।
లగ్నే చాపగృహే ఝషే గురుదినేషు మార్గ్య సంస్థితదా ।
నిర్మాణే భవనే జాతః పురుషో భూపోథ తత్సమః.

తా॥ గురువారము గురుచంద్రుల లగ్నమునందుండుటయు కర్కాటకలగ్నమగుటయు ఇట్టియోగముతో కూడిన లగ్నమునందు గృహారంభముచేసి నిర్మింపబడిన గృహమందున్నవారు రాజయోగము ననుభవింతురు. ఆ గృహమందు పుట్టినవాడు సదా రాజగును మరియు ధనుర్లగ్నమందుగాని మీనలగ్నమందుగాని గురువారముతో కూడి గురుశుక్రలకూడినలగ్నమందు గృహారంభముచేసినగృహము గొప్ప గౌరవయోగము భూస్వామిత్వమునున్నూ పొందును. అట్టిగృహమందుపుట్టినవాడున్నూ రాజుగాని, అధికారిగాని, భూస్వామిగౌరవనీయుడున్నూకూడనగును.

## గృహమునకు ఆయుర్దాయ యోగములు

శ్లో. ఆయుష్యం శతవర్ష మిజ్యసహితే తద్వచ్చ శుక్రాన్వితే ।
తస్యార్ధం బుధసంయుతే సుబలిభిస్సౌమ్యైస్త్రిభిస్సంయుతే ।

లగ్నే నిర్మితసద్మనస్తు బహావస్సంవ త్సరాన్యుష్మభే ।
స్తద్గేహే వసతో నరస్య బహవో భోగాభ వేయుస్సదా.

తా. గురు శుక్రులలో నెవరైనగాని లగ్నమందుండగా ఆరంభించినగృహము నూరుసం॥రము లుండును. బుధుడు లగ్నమందుండగా గట్టినగృహము 80 సంవత్సరములుండును. స్థానాదిబలవంతులగు ముగ్గురు శుభగ్రహములు లగ్నమందుండగాగట్టినగృహము అనేక సంవత్సరములు శుభసోభనములతో వర్ధిల్లుచుండును. ఆ గృహమందున్న మనుష్యులకున్నూ అనేక ఆయురారోగ్య భోగభాగ్యములు కలుగును.

## గృహము 100-200 సం॥లు ఉండేయోగము

శ్లో. జీవార్క-విచ్చుశ్చ శనైశ్చరేషు లగ్నారిజామిత్ర సుఖత్రికేషు।
స్థితిశ్శతంస్యాద్ద్విశతంసితార్క-రేజ్యేన్దు త్యంగసుతేశతేద్వే.

తా. గురుడు లగ్నమందును రవి ఆరింటను బుధుడు ఏడింటను, శుక్రుడు నాల్గింటను, శని మూడింటను, గురుడు ఐదింటను, అంగారకుడు ఆరింటను, రవి మూడింటను, వృద్ధిచంద్రుడు లగ్నమందునుండగా నిర్మించినగృహము 200 సం॥ లుండును.

మరియు

శ్లో. లగ్నాంబరాయేషు భృగుజ్ఞభానుభిః కేంద్రేగురౌవర్షశతాయు రాలయమ్ బంధౌగురౌవ్యోమ్ని శశీకుజార్క-జౌలాభే తదాశీతి సమాయురాలయః.

తా. లగ్న, చతుర్థ, లాభ, పంచములందు శుక్ర, బుధ, రవి, గురులుండగా నిర్మించినగృహము 100 సం॥రములుండును. 4ట గురుడు

10ట చంద్రుడు, 11ట కుజశనులున్నూ ఉండగా నిర్మించినగృహము 80 సం॥రములుండును

## గృహలక్ష్మి యోగము

శ్లో. స్వోచ్చేశుక్రేలగ్నగే వాగురౌవేశ్మగతేథవా ।
శనౌస్వోచ్చేలాభగేవా లక్ష్మ్యాయుక్తంచిరంగృహం.

తా. తన ఉచ్చరాశిఁ పొందినశుక్రుడు లగ్నమందును అట్లేవున్న గురుడున్నూ గాని ఉండి శనికి ఉచ్చరాశియగుచు లాభమందుండుటయు ఇట్టియోగముతోనున్న లగ్నమందు నిర్మించినగృహము లక్ష్మితో చిరకాలము ఉండును.

## ఇట్టియోగములు మరికొన్ని.

శ్లో॥ గురుర్లగ్నే రవిష్షష్ఠేస్యాన సౌమ్యేసుఖాసితే ।
తృతీయస్థేర్కపుత్రేచ తద్గృహంశతమాయుమం

శ్లో. భృగుర్లగ్నేంబరేసౌమ్యే లాభస్థానేభాస్కరే ।
గురుః కేంద్రగతేయత్ర శతవర్షాణితిష్ఠతి.

శ్లో. హిబుకేజ్యేంబరే చంద్రే లాభేచకుజభాస్కరే ।
ఆరంభఃక్రియతే యస్యద్విశతాబ్దా వధిస్థితిః.

## గృహారంభ వర్జ్యకాలము

శ్లో, చౌలోపనయనేచైవ వివాహోద్యాపనాదికం ।
వేదారంభం గృహారంభం మహారుద్రం దంతశ్చవచ ।

దేవతానాం ప్రతిష్ఠాచగోదానం స్నాతకంచయత్ ।
వ్రతప్రారంభణంచైవ సహావధ్వాప్రవేశనం ।
వాస్తుకర్మ మహాయజ్ఞ ముపాకరణమేవచ ।
బాలే వాయునివృద్దేవా శుక్రేవా స్తంగతేగురౌ ।
మలమాసేపిచైతాని వర్జయేద్దేవదర్శనం,

తా. గృహారంభము గురుడుగాని, శుక్రుడుగాని మూఢమందున్నపుడు, బాల్యమందున్నపుడు, వార్ధక్యమందున్నపుడునూకూడా చేయకూడదు. అట్టికాలమందు ఇంకనూ చేయకూడనివి. చౌల, ఉపనయన, వివాహ, ఉద్యాపన వేదారంభ, మహోత్సవ, దేవతాప్రతిష్ఠ, గోదాన, స్నాతక, వ్రతారంభ, నవవధూప్రవేశ, యజ్ఞయాగాదికము ఉపాకర్మ మొదలగునవిన్నీ వాస్తుకర్మంఅన్నియునూ చేయకూడదు.

## గురుశుక్రుల మూఢ, బాల్య వార్ధక్యము అనగా

శ్లో॥ పురఃపశ్చాద్భృగోర్బాల్యం త్రిదశాహంతువార్ధకం ।
పక్షంపంచదినం తేద్వేగురోః పక్షముదాహృతే.

తా. గురు శుక్రలమూఢమనగా అస్తంగతము లేక సూర్యునితో సమాగమము దానినే మూఢమందురు. అట్లుమూఢమునుపొందిన శుక్రుడు తిరిగ తూర్పుదిక్కున ఉదయించినతరువాత మూడుదినములపర్యంతము బాల్యము. అట్టిశుక్రుడే పడమటదిశను ఉదయించెనేని పదిదినములపర్యంతమున్నూ బాల్యము. ఆ మూఢమునుపొందే శుక్రుడు తూర్పుదిశను అస్తమించేయెడల ముందు 15 దినములు వార్ధక్యము. పడమటదిశను అస్తమించేయెడల ముందు 5 దినముల వార్ధక్యము. ఈ అస్తమయము ఉదయములయొక్కదిశలు పంచాంగమునందు తెలియగలవు. మరియు గురుడు ఉదయానంతరం 15 దినముల

పర్యంతం బాల్యమున్నూ, అస్తమయాత్పూర్వం 15 దినములు వార్ధక్యమున్నూ పొందును.

## అస్తబాల్యవార్ధక్యములందు గృహారంభముచేయగాఫలం

శ్లో. అస్తేబాలేచవృద్ధత్వే గృహంభార్యాంపతిం తథా
హన్యాచ్ఛతన్మానోక్షే కుర్యాద్విశ్వకర్మేణ భాషితం.

తా. గురు శుక్రుల అస్తమయ (మూఢ) కాలమందు గృహారంభాదులుచేయగా గృహమునకున్నూ బాల్యమందుచేయగా భార్యకున్నూ, వార్ధక్యమందుచేయగా కర్తకున్నూ హానికలుగునుగాన అట్లు చేయకూడదని విశ్వకర్మచే చెప్పబడెను.

## ధూమకేతూదయము

శ్లో. వాప్యారామతటాకకూప భవనారంభప్రతిష్ఠే ।
వ్రతారంభోత్సర్గవధూప్రవేశన మహాదానానిసోమాష్టకే ।
గోదానాగ్రయణ ప్రపాప్రథమకోపాకర్మ వేదవ్రతం ।
నీలోద్వాహముధాతి పన్నశిశుసంస్కారాజ సురస్థాపనం ।
దీక్షా హోంజివివాహముండన మపూర్వం దేవతీర్థేక్షణం ।
సన్యాసాగ్నిపరిగ్రహేనృపతి సందర్శాభిషేకాగమం ।
చాతుర్మాస్య సమావృతి శ్రవణయోర్వేధం పరీక్షాంత్య ।
జేర్వృద్ధత్వాస్త శిశుత్వ ఇజ్యసితయోర్న్యూనాధి మాసేతథా.

తా. బావి, తోట, చెరువు, నూయి గృహారంభము, స్థంభప్రతిష్ట, దేవతాప్రతిష్ట, గృహప్రవేశము, నూతనవధూగృహప్రవేశం,

వాస్తుకర్మలు మొదలగునవి గ స్తమున్నా, గురుశుక్రుల అస్తమయ బాల్య, వార్ధక్యములందును శూన్యమాసమూ, అధికమాసమందునుగాని ధూమకేత్వాది ఉపద్రవములు కలిగినపుడున్నాగాని ఆరంభించకూడదు.

## సింహ మకరములందున్నా గురుడుండగా గృహారంభం

శ్లో. నీచస్థేవక్రసంస్థేప్యతి చరణగతే బాలవృద్ధేస్తగేవా ।
సంన్యాసో దేవ యాత్రా వ్రతనియమవిధిః కర్ణ వేధస్తుదీక్షా ।
మౌంజీబంధో గణానాం పరిణయనవిధిర్వాస్తు దేవప్రతిష్ఠా
వర్జ్యాః ప్రయత్నాత్ త్రిదశపతిగురౌ సింహనక్రస్థితేవా.

తా॥ గురుడు నీచరాశిని పొందనపుడును, వక్ర, అతిచార, బాల, వార్ధక్య, మౌఢ్యములు పొందివున్నప్పుడున్నా మరియు సింహ, మకరరాసులయందు వున్నప్పుడున్నూ గృహారంభప్రతిష్ఠాదులు చేయకూడదు.

## మూఢాదులందు చేయదగ్గ కార్యములు

శ్లో. పౌషేధిమాసే శయనేమురారే శుక్రేజ్యయోరస్తగ బాల
వృద్ధయోః ఉత్పాతయోగగ్రహగండశాంతి సమాచరేద్దగ్ధ
దృహాసకర్మా.

తా॥ పుష్యమాసమందైననూ, విష్ణుని శయనకాలమందైననూ శుక్రగురుల అస్త, బాల వృద్ధాప్యములయందైననూ, ఉత్పాతాది ఉపద్రవకాలములందు కలిగిననష్టములగురించిన్ని అగుగృహములు, దగ్ధబడినగృహములు తిరిగి బాగుచేసుకొనే విషయమైనన్ని. గ్రహస్థితిదోష ములన్ని, గండదోషములు శాంతులువగైరా చేసుకొనువిషయమైనన్ని [illegible]

## మౌఢ్యదోషంలేని విషయములు

శ్లో. నిత్యయానేగృహే జీర్ణే ప్రాశనే పరిధానకే ।
వధూప్రవేశమాంగళ్యే నమౌఢ్యం గురుశుక్రయోః.

తా. నిత్యముచేయు ప్రయాణములకు ప్రాతఇల్లు బాగుచేసు కొనుటకు లేక మామూలుమరమ్మతుల విషయమైనను, అన్నప్రాశనము పరిగ్రహణము, మాంగళ్యము నూతనవస్త్రధారణమును వధూప్రవేశము వీటివిషయమై గురుశుక్రమౌఢ్యాదిదోషము లేదు

## హస్తమానము (గజము)

శ్లో. ద్వాత్రింశదంగుళః కిష్కుః ప్రాజాపత్యం చతుస్త్రికం ।
షట్త్రింశతిధనుః ప్రోక్తం అష్టత్రింశద్ధనుర్గ్రహం.

తా. 32 అంగుళములు కిష్కువనియు, 34 అంగుళములు ప్రాజా పత్యమనియు, 36 అంగుళములు ధనువనియు, 38 అంగుళములు ధను గ్రహహస్తమనియు ఇట్లు నాలుగువిధములపేర్లుగల హస్తములని ఎరుంగునది,

శ్లో. దేవేధనుర్గ్రహం విద్యాద్బ్రహ్మక్షత్రే ధనుస్తథా ।
ప్రాజాపత్యంచవిట్శూద్రైర్నిస్సంకీర్ణేకిష్కురుచ్యతే ।
నరాణాంచైవసర్వేషాంధనువేన ప్రశస్యతే.

తా. దేవాలయాదులకు 38 అంగుళములుగల ధనుర్గ్రహమను హస్తముచేతనున్నూ, బ్రాహ్మణ క్షత్రియులకు 36 అంగుళములుగల ధనువనుహస్తగజముచేతనున్నూ, వైశ్యశూద్రులకు ప్రాజాపత్యమను

34 అంగుళములుగల హస్తముచేతను నూర్కు, ప్రాకృత (సంకరులు) లకు. 32 అంగుళములుగల కిష్కు-వనేహస్తముచేతనునూర్కు కొలచి గణితము వర్సరచవలెను. అన్నిజాతుల మనుష్యులకున్నూ 36 అంగుళములుగల ధనువనేహస్తము (గజము) చేత గణితము వర్సరచుట ప్రశస్తము.

## తిధియొక్క ప్రాశస్త్యము

శ్లో. తిధిశ్శరీరం తిధిరేవకారణం తిధిః ప్రమాణం తిధిరేవసాధనం ।
తిధిర్వినానాత గృహేషుసాధ్యంతిధేః ఫలంప్రోక్తమిదం
మహర్షిణా.

తా. గృహారంభము మొదలగు సమస్తకార్యములను తిధిశరీరము తిధియేకారణము, తిధియేప్రమాణము. తిధియేసాధనభూతము గాన తిధివినాగాశుభములు సాధించుటవీలు లేదు.

## చర, స్థిర, నిత్యవాస్తు పురుషుల ప్రాశస్త్యము

శ్లో. చరవాస్తుశుభం ప్రోక్తం మధ్యమం నిత్యవాస్తుకం ।
అధమం నిత్యవాస్తుస్యాద్వాస్తుదేవాః ప్రతిష్ఠితాః ॥
దేవాగారే గృహారంభేవ ప్రప్రాసాదమంటపే ।
చరవాస్తుప్రకారేణ శంకుంస్థంభం ప్రతిష్ఠయేత్.

తా. చరవాస్తు శుభకరముగాను, నిత్యవాస్తుమధ్యమముగాను స్థిరవాస్తు అధమముగాను ఎరుంగవలయును. దేవస్థాపనము, గృహారంభము, కోటనగరు, మంటపము వీటికి చరవాస్తు ప్రకారముగానే చేయుట శ్రేయస్కరము. నిత్యవాస్తు మధ్యమము. స్థిరవాస్తు అధమము

## స్థిరవాస్తు లక్షణము

శ్లో. వాస్తుమస్తకమీశాన్యం పాదౌ నైఋతి మండలం ।
బాహూపూర్వగ మిత్యుక్త మనిలానిల కోణయోః

తా. స్థిరవాస్తువెట్లనగా వాస్తుపురుషునిశిరస్సు ఈశాన్యము, పాదములు నైఋతియు, ఆగ్నేయ. వాయువ్యకోణముశలు ఎడమ, కుడి చేయిలుగాను ఎరుంగవలెను. ఈ స్థిరవాస్తు ప్రకారం గృహము పూర్తి యైపవిమ్మట యోచించదగ్గది. ఇట్లు దూలములు భారమైన మ్రానుల వేయునపుడు శిరస్సునకొనలుండులాగున వేయవలయును. మొదళ్ళు వేయరాదు.

## హస్తము, దండము, రజ్జువు వీని ఉపయోగములు

శ్లో. హస్తైశ్చతుర్భిరుద్దిష్టై దండో రజ్జుస్తదష్టభిః।
దండేనమాపయేద్గ్రామం నగర పత్తనాదికం।
అధ్వానంరజ్జునాబధ్వా హస్తైరేహాంతథాబుధైః.

తా. నాలుగుహస్తములు, వకదండము ఇట్టిదండములతో గ్రామము, నగరు, పట్టణము మొదలగునవి కొలవవలయును. ఎనిమిది దండములు వకరజ్జువు ఇట్టిరజ్జువులచే తోవ, రోడ్డు బాటలు మొదలగున కొలవవలయును. హస్తాదులచే గృహమువగైరా గణితమేర్పరచవలెను. (హస్తాదులు అనగా గజం అంగుళు. అంగుళములు మొదలగునవియని అర్థము.)

## బాల్య యౌవ్వన కౌమార వార్ధక్యములు

శ్లో. వయోభాగం గృహంకుర్యాదాయుర్భాగం చతుర్విధం ।
బాల్య యౌవన కౌమార వార్ధక్యానిచ శేషతః.

తా. గణితాగత ఆయుర్దాయసంఖ్యను 4 చే భాగించగావచ్చు శేషము 1 బాల్యదశ. 2 యవ్వనదశ 3 కౌమారదశ. 4 వార్ధక్యదశ గృహము అనుభవించును. అనగా శేషమువలన బాల్యదశయై కలిమి లేములు కష్టసుఖములు ఎరుగనిదియై లోపములేక వర్ధిల్లుచుండును. ఇట్లు ఆయా సమయానుసారముగా ఫలితములు ఎరుగవలయును.

## గృహస్తంభ లక్షణము ఫలము

శ్లో. ఋజుస్తంభో బలీ కార్యః చతురశ్రస్తు శోభనః ।
వలయః పుత్రవృద్ధి స్యాదష్టాశ్రస్తు శోభనః ।
షోడశః పుత్రలాభంచ కుటిలః పుత్రనాశనం ।
వక్రః కర్త దరిద్రం చ శిథిలో మారణాంతిధా.

తా. గృహమునకు స్తంభము నిబ్బరముగానుండునదియు సమానబలముగలదియు ఉంచవలయును. నాలుగుపలకలగల స్తంభము శుభప్రదమును, గుండ్రనిస్తంభము పుత్రవృద్ధియు, 8 పలకలగలది శోభనమున్నూ 16 పలకలుగలది కుటుంబవృద్ధియునిచ్చును. వంకరలు గలస్తంభము పుత్రనాశనమును. కుటిలముగానది దరిద్రమునున్నూ, పుప్పివంటి శిథిలప్రాయముగలది మరణప్రదమునున్నూ ఇచ్చును.

## మరియు స్తంభలక్షణములు

శ్లో. స్తంభేస్యాద్వర్తులాకారే పాదమానంత్రిభాగకం ।
అగ్రమానం ద్విభాగార్థం స్తంభేస్యా ద్భూషణం క్రమాత్.

తా. స్తంభమువర్తులాకారముగా (గుండ్రని) నున్నది మొదట 3 వంతులువలయమున్నూ, చివర రెండున్నరవంతుల వలయమున్నూ కొండుటభూషణమువలనను, శ్రేయస్కరము.

## స్తంభ దోషము

శ్లో. స్తంభోన్నతంమానహీనం ప్రతిఖండ మపిద్వయం ।
విషమాస్తంభ సంజ్ఞాస్యాత్కర్తృ నాశాయజాయతే.

తా. స్తంభముపొడవుచాలక ప్రతిఖండము గూర్చి లేనిగానిజేసి పలకలుగా జేసి లేనియు విషమ స్తంభమనబడును. అట్టిదిగృహపతికి అరిష్ట ప్రదము.

## దూలముల లక్షణములు ఫలములు

శ్లో. తులామూలంఘనం విత్తస్యాగమూలం దరిద్రతాం ।
మూలాగ్రయోస్సమం స్థూలం శోభనేగృహకర్మసు।
మధ్యస్థూలం మృతింస్త్రీణాం భగ్నాపీడానంబాతిచ ।
బలహీన తులారోగం, బలహీనామ్మృతిప్రదం.

తా. దూలము మొదట దప్పముగానుండెనేని ధనము. చివరదప్పముగానుండెనేని దరిద్రము. మొదటచివర సమముగానున్న యెడల శుభప్రదము. దూలముమధ్య దప్పమయితే స్త్రీమృతియు. భగ్న అనగా పగిలినది వంగినది రంధ్రమున్నది ఇటువంటిదిపీడయు మరియు వాస్తు శాస్త్రోక్త ప్రకారమగు జాతికానివృక్షముల దూలములు గృహమునకు ఉపయోగించుట దుఃఖము రోగమున్నూ, బలహీనమయినదూలము మృతియునిచ్చును.

## దూలములువేయు క్రమము

శ్లో. పూర్వాగ్రం యోజయేద్ధంశ ముత్తరాగ్రమథాపివా ।
దక్షిణాగ్రం పశ్చిమాగ్రం వర్జనీయం సదాబుధైః ।

తా. దూలములు గృహమునకు వేయునపుడు తూర్పుకొనలు గాగాని, ఉత్తరకొనలుగాగాని వేయవలయును. దక్షిణ పశ్చిమములకు మొదళ్లుండవలయును అట్లుగాక దక్షిణ పశ్చిమములకు మొదళ్ళుండవలయును. అట్లుగాక దక్షిణ పశ్చిమములకు చివళ్ళుండులాగున ఎన్నడునూ వేయకూడదు

శ్లో. అగ్రమగ్రంతదీశాన్యాం మూలమూలంచనైఋతౌ ।
అగ్రమూలంచసంయోజ్యం మనిలానిలకోణయోః.

తా. దూలములచివర చివర ఈశాన్యమున కలవవలయును. మొదలు మొదలునైఋతిదిశను కలుపవలయును. మొదటచివరలు ఆగ్నేయ వాయువ్యదిశలయందు కలుపవలయును.

శ్లో. మూలేచాగ్రంతథా చాగ్రేమూలంచైవదిశ క్రమాత్ ।
వైపరీత్యస్థితే గేహే మరణంచ దరిద్రతాం.

తా. దూలములువర్గైరా దిశలయందు విపరీతముగా అనగా మొదళ్ళనుఉంచేచోట చివళ్ళను, చివళ్ళనుఉంచేదిశల మొదళ్ళనువేసి కట్టినగృహమందు మరణము, దరిద్రము గలుగును.

## జాతకబలము ననుసరించి గృహయోగములు సుఖే (అప్రయత్నముగా గృహయోగము)

శ్లో. లగ్నేశ్వరే లగ్నగతేస నాథేనయుక్తేయది గేహలాభః ।
అయత్నతస్స్యాచ్ఛుభ దృష్టియోగేస్వోచ్చే స్వమిత్రస్వ గృహేబలాఢ్యే.

తా॥ జన్మలగ్నాధిపతి సప్తమాధిపతితో గూడి లగ్నమందైననూ యుండెనేని గృహలాభము కలుగును స్వోచ్ఛస్వక్షేత్ర మిత్రక్షేత్రము లందు పూర్వోక్తస్థితి లగ్నాధిపతి బలవంతుండగును శుభగ్రహదృష్టి యుక్తుండయ్యెనేని అప్రయత్నముగా గృహలాభంబుకలుగును.

శ్లో॥ గేహాధిపే కేంద్రగతే బలాఢ్యే శుభేక్షితే మందిరలాభ
మాహుః వైశేషికాంశే పరమోచ్చగేవా గేహేశ్వరే
మందిరలాభమాహుః

తా. మరియు లగ్నమునకు చతుర్థాధిపతి కేంద్రగతుడై బలవంతుడై శుభగ్రహాంచే చూడబడెనేని గృహలాభముకలుగును. మరియు చతుర్థాధిపతి పరమోచ్చనవాంశమందు వైశేషికాంశగతుడాయెనేని గృహలాభంబుకలుగును.

శ్లో. గృహస్థానాది పస్థాంశనాథ సంయుక్తరాశిపః ।
తదంశాధిపతౌ కేంద్రే గృహలాభము దీరయేత్.

తా. చతుర్థాధిపతి ఏనవాంశయందుండునో ఆ నవాంశాధిపతి యున్న రాశ్యధిపతియుండు నవాంశాధిపతుడు రాశిచక్రమందు లగ్నమునకు కేంద్రగతుడాయెనేని గృహలాభంబు కలుగును.

## ఎవనికి చిత్రవిచిత్రమగు గృహముండును

శ్లో. భాగ్యేశే కేంద్ర భావస్థే గృహేశే స్వోచ్చమిత్రగే ।
గృహరాశిగ తేఖేటే స్వోచ్చేబహువిచిత్రకం.

తా. భాగ్యాధిపతి కేంద్రగతుడై, చతుర్థాధిపతి స్వోచ్చమిత్ర స్థానములు పొందియుండి చతుర్థమందున్నగ్రహము ఉచ్చగతుడుగా

వుండగా పుట్టిన జాతకునకు మిక్కిలి విచిత్రములగు గృహము నందు సుఖము కలుగును.

## ఎవనికి మేడ అంతస్థులతోను ప్రాకారాదులుగలిగిన గృహము వుండును.

శ్లో॥ తృతీయేసౌమ్య సంయుక్తే గేహాధీశే బలాన్వితే ।
తదీశే సంపూర్ణేహర్మ్యం ప్రాకారమండితం.

తా॥ లగ్నాత్తు తృతీయభావము శుభగ్రహయుక్తమై చతుర్థాధిపతి బలవంతుండై యుండి ఆ తృతీయస్థానాధిపతియు పూర్ణబలవంతుండై యుండగా పుట్టినజాతకునకు సౌధప్రాకార నిర్మితమును పట్టియు అంతస్థులతో కూడినదియుఅగు గృహమువుండును.

## అనాయాసముగా గృహములు, భూములు ఎవనికి వచ్చును.

శ్లో॥ సింహాసనాంశకేవాపి గేహేశే గోపురాంశగే ।
మృదంశాదియుతేనాపి తద్గృహం సౌధమండితం.

తా॥ చతుర్థాధిపతి సింహాసనాంశయందైనను గోపురాంశమందైననువుండి మృదంశాదివర్గాంశయుక్తుడైనను సౌధప్రాకారములతో నొప్పెడిగృహము (మేడ) కలుగును. అనాయాసముగా సిద్ధించును.

## దైవికగృహము ధర్మకర్త గలిగేయోగము

శ్లో॥ పారావతాంశకే గేహనాథే గుర్వీందువీక్షితే ।
గోపురాద్యంశకే వాపి దైవికం గృహమాదిశేత్.

తా. చతుర్థాధిపతి పారావతాంశమందైననూ గోపురాద్యంశ మందైననూవుండి గురుచంద్రులచే చూడబడుచుండగా జన్మించిన జాతకునకు దైవికమగు (ధర్మకర్త. దేవాలయాధికారి దేవతాప్రతి ష్ఠలుచేయువాడు, స్వతః దేవాలయముగలవాడు, దేవాలయములు గలవాడు) గృహాదులుగలవాడుఅగును.

## ఎవనికి విచిత్రమగు సౌధప్రాకారనిర్మితగృహముండును

శ్లో. విచిత్రసౌధప్రాకార మండితం గేహమాదిశేత్ ।
కర్మేశసహితే గేహనాథే కేంద్రేర్కజేపిచ.

తా. దశమాధిపతితో గృహాధిపతికూడి కేంద్రవర్తియయి నప్పుడు శనైశ్చరుడున్నూ కేంద్రమందుండెనేని అట్టికాలంబునపుట్టిన జాతకుడు విచిత్రమగుసౌధ (మేడ) ప్రాకారనిర్మితములచే ప్రకాశిం చెడు గృహంబుగలవాడగును.

## అనేకగృహములు కట్టుచుండేయోగము

శ్లో. గృహస్థానేచరేలగ్నే తదీశేచరరాశిగే ।
తధాతత్కారకేవాపి బహుస్థానే గృహంవదేత్.

తా. లగ్నమునకు చతుర్థస్థానము చరలగ్నమున్నూ, ఆ చతు ర్థాధిపతి చరరాశిగతుడగుటయు, గృహకారకగ్రహమున్నూ చరరాశి గతుడాయెనేని అట్టికాలమందు పుట్టినజాతకుడు అనేకస్థలములయందు గృహములు కట్టుచుండును. యిందు పాపగ్రహములబలముండెనేని త్రిప్పటయు ఆ గృహములపై అమ్మకొనుటయును గ్రహముల శత్రు క్షేత్రాదికమువల్ల ఋణములపాలగుటయు, మిత్ర.శత్రు క్షేత్రాదికము

వల్ల గృహములుకష్టేవాడగుటయు, ఉచ్ఛ్చాదిరాదిగ్రహయోగ కార ణములచే అనేకచోట్ల గృహములుగలవాడగుటయు ఇట్లు ఆయాగ్రహ బలాబలముల నాలోచించి చెప్పవలయును.

## స్థిరముగా గృహముయుండేయోగము

శ్లో. స్థిరేగృహే- స్థిరగృహం నాథకారక యోరపి ।
సప్త్యాంశశుభ భాగేవాత దీక్షేస్సర్యతాంవదేత్ ।

తా చతుర్థము స్థిరరాశియై గృహాధిపతకారకులు స్థిరరాశి గతులైననూ లేక గృహస్థానాధిపతి షష్ట్యాంశలో శుభాంగమందు న్ననూ జాతకునికి గృహము అమ్మకొనేయోగముగాని, మారుచుండే యోగముగాని లేక స్థిరమగునట్టియు, ఘట్టి, దృఢముగానున్నట్టియు భవంతిగలుగును.

## శుభములు గలుగుచుండే గృహయోగము

శ్లో. అర్థవ్యయగృహేశాస్తు కేంద్రకోణాది సంయుతాః
తావద్గేహాలయం సర్వం శోభనం తత్రనిర్దిశేత్.

తా లగ్నాత్తుగా ద్వితీయ చతుర్థ, ద్వాదశాధిపతులు కేంద్ర కోణ స్వక్షేత్రస్వోచ్ఛ, శుభగ్రహాదియుతులై యుండిరేని అట్టి యోగంబునపుట్టిన జాతకునకు ఎప్పుడునూ శుభములు, శోభనములు, కుటుంబవృద్ధియు, ధనధాన్యాభివృద్ధియూ గలుగునట్టిగృహముగలవా డగును.

## ఎట్టిజాతకునకు వేతలయందు నివాసము

సూ. దారేచంద్రభృశ దృగ్యోగాత్ప్రాసాదః.

తా. కారకాంశకు నాల్గవస్థానమందు చంద్రదశ కులదృష్టిగాని సంబంధముగాని గలిగినట్టి కాలమునందు పుట్టినజాతకుడు మేడలయందు నివాసముండు యోగముండును చంద్రదసిలాస్థగితములగు మేడలువగైరా గలుగును.

సూ. ఉచ్చగ్రహేపి.

తా. కారకాంశకు చతుర్థస్థానమందు ఏగ్రహములైనను ఉచ్ఛస్థితియందున్న యెడల ఎత్తైన అనేకఅంతస్థులతో కూడిన సౌధముండును.

## రాళ్లతోనిర్మించిన గృహముండే యోగము

సూ. రాహు శనిభ్యాం శిలాగృహం.

తా. (కారకాంశ) కు ఆత్మకారకుడున్న నవాంశరాశి చతుర్థస్థానమందు శనిగాని రాహువుగాని యుండినయెడల శిలానిర్మితమగు రాళ్ళచే నిర్మించినట్టిగృహముగలుగును. లగ్నమునకుగాని ఆరూఢలగ్నమునకుగాని నీపై యోగము అనుసరించును.

## ఎట్టిజాతకునకుఇటుకలచేనిర్మింపబడినగృహముండును

సూ. కుజకేతుభ్యాం మైష్టకం.

తా. కారకాంశ ఆత్మకారకుడున్న నవాంశరాశికి చతురస్థానమందు కుజుడుగాని, కేతువుగాని వున్నయెడల ఇటుకలచే నిర్మింపబడిన గృహముగలవాడగును. ఈ ప్రకారము జన్మలగ్న ఆరూఢలగ్నముల కున్నూ తెలియదగినది.

## ఎట్టిజాతకునకు గ్రహానుచేనిర్మింపబడినగృహముండును

సూ. గురుణా దారవం.

తా. ఆత్మకారకుడున్న నవాంశరాశి (కారకాంశ) కు చతుర్థస్థానమందు గురుడున్న యెడల గ్రహములచే నిర్మింపబడిన వెలగలగృహముండును జన్మలగ్న ఆరూఢలగ్నములబట్టియూ ఇట్లే తెలియవలెను. (అయితే కారకాంశకు జన్మలగ్న ఆరూఢలగ్నములకున్నూ అదేప్రకారము తెలియు-లో గొప్పసామాన్య భేదాలుగా చెప్పవలయును. ఎట్లనగా కారకాంశలగ్నమునకే పైచెప్పిన ప్రకారం గ్రహములున్న యెడల ఉత్కృష్టమగునట్టి గృహములున్నూ జన్మలగ్నఆరూఢలగ్నములబట్టి చెప్పవలసినప్పుడు సామాన్యమగు గృహములుగాను ఎంచవలయును. మరియు ఈ ఉత్కృష్ట సామాన్యగృహములవిషయము అందు అనగా పైన పేర్కొనబడిన గ్రహముల క్రూరసౌమ్య ఉచ్చస్వక్షేత్ర మిత్ర శత్రుసమక్షేత్రాది భేదాలను అనుసరించుయూకూడా బాగుగా యోచించి దేశకాలానుసారముకూడా చెప్పవలసియుండును.

## ఎట్టిజాతకుడు పూరిండ్లయందే కాపురముచేయును

సూ. తార్ణరవిణా

తా. 1 ఆత్మకారకుడున్న నవాంశరాశి (కారకాంశ) కు చతుర్థస్థానమందు రవియున్న యెడలగాని జన్మలగ్న లేక ఆరూఢలగ్నములకు చతుర్థస్థానమందు రవియున్నటువంటిగాని లగ్న జాతకుడు తాలూకు పూరిండ్లయందే కాపురముచేయును. 2 జన్మలగ్నమునకు చతుర్థమందు క్షీణచంద్రుడుగాని పాపయుక్తబుధుడుగానియున్నను లేక 8 చతుర్థాధిపతి 6 8 స్థానములయందున్ననూ పైయోగము (ఎట్టిజాతకుడు పుట్టిచే

నిర్మింపబడిన గృహమందు కాపురముచేయు) జన్మలగ్నతః ఆరూఢ లగ్నములకు చతుర్థస్థానమందు కుజుడుగాని, కేతువుగానియుండి వారు సామాన్యబలవంతులైనపుడు అట్టికాలమందు పుట్టినజాతకునకు మట్టిగోడలతో నిర్మించిన గృహమందే కాపురముచేయుయోగము.

## సోదరుని యింటియుండే యోగము

శ్లో. భ్రాతృకారకసంయుక్తే భ్రాతృనాథే వీక్షితే ।
క్షేత్రేదీశ్వరువాపి భ్రాతృక్షేత్రం వినిర్దిశేత్.

తా. చతుర్థాధిపతిగాని చతుర్థముగాని భ్రాతృకారకస్థానాధిపతులచే కూడియుండుట గాని చూడబడియుండుట మిత్రత్వముకలిగి యుండుటంబట్టియు సహోదర గృహమందు కాపురము చేయుట తటస్థించును.

శ్లో. క్షేత్రేశసంయుక్తనవాంశప దేశగ్నస్థితే కేంద్రసమన్వితేవా ।
భౌమాన్వితే భౌమదృశాసమేతే భ్రాతుర్ధనంతే తముదాహరంతి

తా. లగ్నమునకు చతుర్థాధిపతి ఏ నవాంశయందుండునో ఆనవాంశరాశ్యధిపతి జన్మలగ్నమునకు దశమందున్ననూ లేక కేంద్రగతుడైన్ని అంగారకునితో కూడియున్ననూ, చూడబడుచున్ననూ జాతకునకు సోదరగృహమందు సోదరధనాదులచే జీవించును.

## స్వతశ్శక్తివల్ల గృహసంపాదన

శ్లో. లగ్నేశ్వరేక్షేత్రగతే బలాఢ్యేలగ్నేబలిష్ఠే సతిగేహనాథే ॥
శుభగ్రహైర్దృష్టి సమన్వితేవా క్షేత్రంస్వకీయేన బలేనయాతి

తా. జన్మలగ్నాధపతి బలవంతుడై చతుర్థమందున్నవాడై మరియు చతుర్థాధిపతి బలవంతుడై లగ్నమందున్న శుభగ్రహసంబంధదృష్టి కలిగియుండెనేని అట్టికాలమునందుపుట్టినజాతకుడు స్వకీయ ప్రయోజకత్వమువల్ల గృహము, భూమివగైరా సంపాదించుకొనును.

## కళత్రరీత్యా గృహలబ్ధి

శ్లో. కళత్రకారకే క్షేత్రేశాదీశేవా కళత్రగే ।
తదీశయోస్తథా మైత్రీకళత్రాత్క్షేత్ర మాదిశేత్.

తా. కళత్రకారకుడు చతుర్థమందుండగానైనను చతుర్థాధిపతి కళత్రస్థానమందుండుటయు మరియు చతుర్థకళత్రస్థానాధిపతులకు మిత్రత్వము కలిగియున్నయెడల భార్యాసంబంధమునను గృహభూమ్యాదులు లభించును.

## జ్ఞాతి లేక శత్రురూపమగు గృహలబ్ధి

శ్లో. షష్ఠేశ్వరేక్షేత్రగతే బలాఢ్యేశత్రోస్సగా శాత్సుతరాముపైతి
పారావతాంశేస్వగృహే బలాఢ్యే క్షేత్రేశ్వరేణాపి సమాగతేవా

తా. లగ్నమునకు షష్టాధిపతి బలవంతుడగుచు చతుర్థస్థానమందున్నయెడల శత్రువుల (పట్టుదలగా ఇతర్ల) గృహములుగాని జ్ఞాతి సంబంధమగుగాని గృహక్షేత్రాదులు లభించును. మరియు షష్టాధిపతి స్వక్షేత్రమందు బలయుతుడై పారావతాంశాది యోగస్థితుడై చతుర్థాధిపతితో గూడియున్నన్నూ పైవిధముగా లభించును. అయిన ఇచ్చట పైరెండువిధములగు యోగములకున్నూ షష్టాధిపతికంటె లగ్నాధిపతి బలవంతుడై యుండవలెను. అట్లు లేకుండెనేని వ్యత్యాస ఫలము గలుగును.

## గృహాదులుగలిగే వయస్సు నిర్ధారణ

శ్లో॥ త్సేతాం పశ్చైవ శుభేషు పాపగ్రహాణా మపహారకాలే ।
స్థానచ్యుతిం గేహవినాశమేతి నీచాస్తగానామపహారకాలే.

తా॥ చతుర్థభావాధిపతి పాపగ్రహమై పాపదశయందు పాపగ్రహములయొక్క అంతర్దశా కాలములయందు నీచత్వఅస్తమితత్వములుంబొందిన విదశాకాలములందు స్థానభ్రంశము గృహవినాశనము పొందుదురు. పైప్రకారము శుభగ్రహముల దశాంతర్దశా కాలములు గలిగినకాలమునందు గృహాదిలబ్ధి గలుగును. ఈ ప్రకారము జాతకులకు గృహాదులుపోవునట్టిగాని సంప్రాప్తమగునట్టిగాని వయస్సువర్షాలు దశాంతర్దశాదుల కూడికలనుబట్టి నిర్ధారణ చేయవలయును.

## గృహనాశన మయ్యే యోగము

శ్లో॥ గేహాధిపేనాశగతే యదస్యాత్పాపేక్షితే తద్గృహనాశమాత్రం గేహేశసంయుక్త నవాంశనాథో నాశస్థితస్స్యాద్యది గేహనాశం.

తా॥ గృహాధిపతి (చతుర్థపతి) అష్టమభావగతుడై పాపగ్రహములచే చూడబడుచుండెనేని జాతకునకు గృహనాశనము గలుగును. మరియు చతుర్థాధిపతియున్న నవాంశరాశ్యధిపతి జన్మలగ్నమునకు అష్టమమందున్ననూ గృహనాశనముపొందును. అనగా ఇల్లులేనివాడు పోగొట్టుకొనునట్టివాడు.

## ఎన్ని గృహములవరకూ సంపాదించువాడగును

శ్లో॥ మూరభార రసికేత్రికంగతే వేశ్మనేతరిగృహాను పస్థితిః.
సద్మపేశుభ ఖగైశ్చతుష్టయాది స్థితేఖచర సంఖ్యయాగృహాః,

తా॥ చతుర్థాధిపతి 6-8-12 స్థానములను పొందని యెడల గృహామే వుండదు. మరియు చతుర్థాధిపతి శుభ గ్రహయుతుడై కేంద్ర కోణము లందుండెనేని ఎందరు శుభగ్రహములతో గాని రవ్యాదిఎన్నవ గ్రహ సంఖ్యవగైరా ననుసరించిగాని ఇన్ని గృహములు సంపాదించునని నిర్ధారణ చేయవలయును.

## ఎన్నిగృహములు పోగొట్టుకొనును

శ్లో॥ అర్థవ్యయగృహేశైస్సైర్యావంతః పాపినో గ్రహాః ।
యువద్గృహాణినా శస్స్యచ్ఛుభ దృష్టానదోషభాక్.

తా॥ జన్మలగ్నమునకు ద్వితీయ, ద్వాదశ చతుర్థాధిపతులతో ఎన్ని పాపగ్రహములు కూడియుండునో లేక రవ్యాదిగ్రహసంఖ్య ననుస రించగాని యోచించి అన్నిగృహములు పోగొట్టుకొనునని చెప్పవలెను ఇట్టి పై యోగమునకు శుభగ్రహ దృష్టియుగాని సంబంధముగలిగినచో దోషములేదు

శ్లో॥ అర్థవ్యయగృహేశాస్తు కేంద్రకోణాది సంయుతాః ।
తావన్గేహాలయం సర్వం శోభనంత్ర నిర్దిశేత్.

తా॥ లగ్నమునకు ద్వితీయ, ద్వాదశ, చతుర్థాధిపతులు కేంద్ర కోణాది స్థానస్థితులైయుండెరే వానిగృహములు పోగొట్టుకొనునట్టి యోగముమాత్రము తప్పును అని చెప్పవలెను.

## ఇల్లు అమ్ముకొనునట్టి యోగము

శ్లో॥ క్షేత్రేశ్వరేపాపయుతేధనస్థే నీచారిభే క్షేత్ర వినాశమేతి ।
ఖోచ్చస్థితేతద్భవనేశ్వరేతు పాపాన్వితే విక్రయమేతిధూమేః

తా. జన్మలగ్నమునకు చతుర్థాధిపతి పాపయుక్తుడై ధనస్థానమందు నీచశత్రుభావస్థితుడగుచుండెనేని గృహము ఋణములపాలవును. మరియు ఆ చతుర్థాధిపతి స్వోచ్ఛస్థానస్థితుడై పాపగ్రహయుక్తుడయెనేని జాతకుడు తన గృహమును (లాభము కొరకు) అమ్మును.

## ఇల్లు తనఖాపెట్టుట అన్యాక్రాంతము చేయుట

శ్లో. అజ్ఞాక్షయాత్ క్షేత్రవినాశమాహుఃగ్నేశ్వరేక్షేత్రగతేసపాపె
క్రూరాంశకేమృత్యుయమాదిభాగేక క్మేశ్వరేణాపియుతేతథైవ

తా. జన్మలగ్నమునకు దశమాధిపతి పాపగ్రహయుక్తుడై పాపగ్రహనవాంశమందుండి మృత్యు, యమాది, షష్ట్యంశగతుడగుచు చతుర్థస్థానమందున్నవాడాయెనేని జాతకుని గృహభూమ్యాదులయందు తన ఆజ్ఞచెల్లదు. పైప్రకారము చతుర్థాధిపతియుండెనేనిగాని లేక ఆ దశమాధిపతితో చతుర్థాధిపతి కూడివున్ననూ తన గృహభూమ్యాదులను కొన్ని నిబంధనలవల్ల తనస్వాధీనతతప్పి ఇతరుల స్వాధీనముంజేయుట తటస్థించును. (అన్యాక్రాంతము, తనఖావంటివి)

## కోర్టు వేలము

శ్లో. రాజ్యేతత్కారక భూమినాథే క్రూరాంశకేవాత్వవరోహంభాగే।
నాశస్థితేమృత్యుయమాదిభాగే రాజాజ్ఞయా నాశముపైతిగేహం

తా. లగ్నమునకు దశమస్థానాధిప, రాజ్యకారక, చతుర్థాధిపతులు, క్రూరనవాంశలయందుండి తామున్నభావమునందు ఉత్తరార్థము (అవరోహ) లోవున్నవారై, అష్టమస్థానమందు మృత్యు,

యమాంవి, గష్ట్యంశము దుండె నేని అట్టికాలమందు పుట్టిన జాతకుని గృహభూమ్యాదులు రాజాజ్ఞచేత (కోర్టువేలము) నాశనము పొందును

## గృహము తగలబడిన యోగము

సూ. కుజమాత్రదృష్టి గృహదాహకోఽగ్నిదోవా॥

తా. కారకాంశయందు రవిరాహువులుండి వారు అంగారకునిచే చూడబడుచుండగా బుట్టిన జాతకుని గృహము అగ్నివల్ల తగులబడ గలదు.

## మండలేశా నయనమ్

సూ. శుక్రదృష్టేర్న దాహః.

తా. కారకాంశయందు రవిరాహువులుండి శుక్రునిచే చూడ బడుచుండరేని గృహముఎప్పుడునూ అగ్నివల్ల నష్టముకాదు.

సూ. గురుదృష్టేస్సామీపగృహాత్॥

తా. కారకాంశయందు రవిరాహువులుండి శుక్రదృష్టి లేక గురుదృష్టిమాత్రము గలిగినట్టికాలమున పుట్టినవానిఇల్లు, తన గృహము మాత్రము తగులబడదుగాని తనయింటి సమీపమునయున్న ఇతరఇండ్ల వరకు అగ్నిభయము రావచ్చును. కుజునిదృష్టిమాత్రమునకే స్వగృహ దగ్ధయోగము.

**N. B.** జాతకమునను సరించి చెప్పంబడిన ఈ పై యోగములన్నియూ పరియగు ప్రశ్నకాలలగ్నాదుల ననుసరించికూడా చెప్పవచ్చును. (ప్రశ్నే జాతక తుల్యా ఏవసభవేద్భేదో) అనుటవల్ల ఫలములు సరి పడును.

## మండవేశానయనమ్

శ్లో. స్వామిహస్త ప్రమాణేనదీర్ఘ విస్తారసంయుతం ।
ద్విగుణం చాష్టభిర్భాగం మండలాదిపముచ్యతే ।
ఇన్ద్రోవిష్ణుర్యమోవాయుః కుబేరోధూర్జటి స్తథా ।
విధాతావిఘ్నరాజశ్చమండలేశాః ప్రకీర్తితాః ॥
ఇంద్రస్సౌఖ్యం యశోవిష్ణుర్యమోదుఃఖం నిరంతరం ।
వాయురుత్పాటనంచైవ కుబేరోధనద స్తథా ।
ధూర్జటిః కలహోనిత్యం ధాతాసౌఖ్యం ప్రవృద్ధిదం ।
సర్వసిద్ధిర్గణాధీశః ఫలముక్తం విచక్షణైః ॥

తా. యజమాని హస్తముచే పొడవు వెడలుపు కలిపి రెట్టించి ఎనిమిదిచే భాగించగా మిగిలిన శేషమువల్ల మండలాధిపతుల వచ్చుదురు. ఎట్లనగా 1 శేషము ఇంద్రుడు 2 విష్ణు. 3 యముడు, 4 వాయువు. 5 కుబేరుడు. 6 ధూర్జటి. 7 విధాత 8 విఘ్నరాజ. వీర్ల ఫలములు 1 ఇంద్రుడు సౌఖ్యమును. 2 విష్ణుకీర్తియు 3 యముడు దుఃఖము. 4 వాయువుత్పాటనము. 5 కుబేరుడు ధనము 6 ధూర్జటి కలహము. 7 ధాత సౌఖ్యము. 8 విఘ్నరాజ సర్వసిద్ధియునిచ్చును.

## అజిరానయనము

శ్లో. దీర్ఘ విస్తార సంఖ్యైక్యే చంద్రేణగుణితేతథా ।
నవభిస్తుహరేద్భాగం శేషమాజిరముచ్యతే ।
దాతావిచక్షణోభీరుః కలహోనృపదానవౌ ।
క్లీబశ్చోరోథ నీచేతినామతుల్యం ఫలస్మృతం.

తా. పొడవు వెడల్పు ఎకరిపి । చే గుణించి 9 చే భాగించగా శేషము 1 ధాత, 2 విచక్షణ, 3 భీరు, 4 కలహా, 5 నృప, 6 దానవ, 7 క్లీబ, 8 చోర, 9 ధన ఇట్లు తొమ్మిదిఫలములయొక్క నామాను సారఫలములను గ్రహించవలెను. ఈ పై రెండువిధములుగా తయారు కాబడిన గృహంవిషయంగా తెలియదగ్గవి.

## గృహస్రావం (నీళ్లకుండు)

శ్లో. ధనంధాన్యమీశాన్యే వాయవ్యకోణే తథాచోత్తరేచోత్తమం
మంగలంస్యాత్ నృణాంనాలయే వారి సంచారణార్థం బిలా
కర్తుమూహుర్బుధా రాదేవబృందాః

తా. గృహస్థులు, నీళ్ళవాడుకకుండు ఈశాన్యమున త్రవ్వించిన ధనమున్నూ, వాయువ్యమున ధాన్యమున్ను, ఉత్తరమున ఉత్తమమును మంగళప్రదమునూ నిచ్చును.

## ఆటస్థలము (ప్లేగ్రౌండు) క్రీడాస్థలం

శ్లో. వామేభాగేదక్షిణా వానృపాణాం। తేధాకార్యావాటికా క్రీడ
నార్థం ఏకద్విత్రిదండసంఖ్యాశతంస్యాత్ మధ్యేధారామండవే
తోయయన్త్రైః

తా. రాజులు, ఉద్యోగస్థులు, విద్యార్థులువగైరా ఆటస్థలము (ప్లేగ్రౌండు) నిర్మించునపుడు తమ గృహాదిసమీపమందైతే (బిల్డింగు లకున్నూగాని) కుడివైపున లేక ఎడమవైపున తమ ఇష్టమునసనుసరించి నూరుదండములు, రెండువందలదండములు, మూడువందలదండము లుగా వుండులాగున (ఈలోడగ చిల్లరగా ఉండకూడదు) క్రీడాస్థల

ములను మధ్యనీటియంత్రాధిమంశమనౌశగ్యాదులతో నిర్మింపవలయును
(దండమనగా 12 అంగులు లేక 4 గజములు)

## మూలమట్టం సరిపుచ్చే పద్ధతి

శ్లో. ద్విఘ్నాయామిమితం ద్విపాశమజరశ్నూ్యతం విధాయాంకయే
త్ర్యాయ మూలం ఘిమితేచ విస్మృతిదవతౌ కర్ణకోణాభిధౌ ।
పాశౌతేృత విగామశంకుని హితౌ కృత్వాద్యమాకర్షయే ।
త్కోణేశంకురితీ తయోవినిమయాద్ద ద్యన్తయోశ్చాపరే.

తా. మూలమట్టం సరిపుచ్చుట ఎట్లనగా? స్థలంయొక్క ఆ చివరను ఈ చివరను రెండుకొయ్యలనుపాతి వకత్రాడును ఈ పొడవు నకు రెట్టింపుగావుండులాగునచేసి ఆత్రాడుమొత్తమును 8 భాగములుగా గుర్తులుంచి ఈత్రాడును రెండుచివర్లను ముందువేసివున్న రెండుకొయ్యలకు తగిలించవలెను (అనగా స్థలంయొక్క పొడవుకు రెట్టింపు గలత్రాడును రెండుకొనలను రెండువైపుల తగిలించివుంచవలెననుట) 8వంతులుగా గుర్తులుంచిన యీ త్రాటియొక్క మూడవవంతును అనగా అయిదువంతుల మిగులుచోట గుట్టునుపట్టుకుని త్రాటినిసరిగాలాగిన ఎక్కడకువచ్చునో అచ్చుట వక 3వ కొయ్యను పాతవలెను. ఇదేప్రకారం రెండవవైపునమన్నా (అనగా త్రాటియొక్క 3వ చివరనుంచి 3వంతులు 5 వంతులు మధ్యగుర్తు దగ్గరపట్టుకుని త్రాటిని సాగలాగిన ఎచ్చిటకువచ్చునో అచ్చట వేరొక 4వ కొయ్యను పాతగా ఇప్పుడు నాల్గువైపుల నాల్గుకొయ్యలు మూలమట్టమునకు సరిగా సరిపడివుండును ఈ పద్ధతిప్రకారం మూలమట్టం అవసరంలేకుండగా లోగిలివగైరా ప్లానులయొక్క మట్టం వేసుకొనవచ్చును.

# గృహోర్వాణము

శ్లో. క్షేత్రస్యా కచటాశ్చైవం క్రమాత్త పయశాఇతి ।
పూర్వాది దిక్షు వాష్టానామధిపాస్స్యుః క్రమాత్తతః ।
కవర్గం ప్రాగ్గృహే యాజ్యాంటవర్గం దక్షిణేతథా ।
పవర్గం పశ్చిమేక్షే యంశవర్గం చోత్తరేతథా ;
విదగ్వర్గవరాణాంతువర్గ శుద్ధిర్విధీయతే ।
అకయోః పశ్చిమముఖంచటయో రుత్తరంతథా ।
క్రమాత్తపయశౌ పూర్వేదక్షిణేచ యథాక్రమం ।
విదిగర్వాణః ప్రాణాంచ ద్వారనిర్ణయ మీరితం.

తా॥ అ క చ ట త ప య శ అను 8 వర్గములను తూర్పుమొదలగు 8 దిక్కులకు అధిపతులుగా ఎరుంగవలయును. మనుష్యులకున్న పేరుయొక్క ప్రథమాక్షరము ననుసరించి ఏవర్గుఅయినదియు ఆ వర్గు ఏ దిక్కునకు అర్వాణముయినదియు ఎరుంగవలయును, మరియు పైవర్గములలోని దిక్కునకు తమవర్గు వచ్చుచుండగా యేదిశగృహము తమకు అర్వాణముయినదియూ ఎట్లనగా ? క అను ఆగ్నేయదిక్కున ఉన్న వర్గును తూర్పుగృహముగాయెంచి ఈ అ-క వర్గుగలవార్కి పశ్చిమసింహద్వారముగలిగినట్టి తూర్పుగృహము అర్వాణమనియు, ట అను నైఋతిదిశనున్నవర్గును దక్షిణగృహముగాయెంచి చ, ట వర్గులవారికి ఉత్తరసింహద్వారముగల దక్షిణపుటిల్లు అర్వాణమనియు, ప అను వాయువ్యదిశను పువర్గువార్కి పశ్చిమగృహముగాయెంచి, త, ప, వర్గులవార్కి తూర్పుసింహద్వారముగలిగిన పడమరగృహము అర్వాణముగానున్నూ, శ అను ఈశాన్యదిక్కునవున్న వర్గువారికి ఉత్తరగృహముగాయెంచి, య, శ వర్గువారికి దక్షిణసింహద్వారముగల ఉత్తరగృహము అర్వాణగానున్నూ ఇట్లు వర్గశుద్ధిచేసి ప్రాగాదిగృహ

నిర్ణయమున్నూ గృహారంభకాలమున్నూ గృహాముఖనిర్ణయమున్నూ మయ బ్రహ్మచే చెప్పంబడినది.

| వర్గులు | నాగాది గృహములు | సింహద్వారములు |
|---|---|---|
| అ, క వర్గులవారికి | తూర్పు గృహము | పశ్చిమ ద్వారము |
| చ, ట వర్గులవారికి | దక్షిణ గృహము | ఉత్తర ద్వారము |
| త, ప వర్గులవారికి | పశ్చిమ గృహము | తూర్పు ద్వారము |
| య, శ వర్గులవారికి | ఉత్తర గృహము | దక్షిణ ద్వారము |

## గ్రామది గర్వాణము

శ్లో. గోసింహనక్రమిథునం నివసేన్నమధ్యే । గ్రామస్యపూర్వకకు
భోలిఝషాంగనాశ్చ కర్కోటధనుస్తులభ మేషఘటాశ్చతద్వ
ద్వర్గాస్స్వపంచమ పరాబలినః స్యురైంద్రాః

తా. వృషభము, సింహము, మకరము రాశులవారు గ్రామ మధ్యమున నివాసముచేయకూడదు గ్రామముయొక్క తూర్పుదిశను వృశ్చికరాసివారు ఆగ్నేయమున మీనరాశివారును, దక్షిణమున కన్యారాశిగలవారును, నైఋతిని కర్కాటరాశివారును, పశ్చిమమున ధనూరాశివారును, వాయవ్యమున తులారాశివారును, ఉత్తరమున మేషరాశివారును, ఈశాన్యమున కుంభరాశివారును నివాసముచేయుట అర్వాణముకాదు. మరియు అకచటాది అష్టదిక్కులయందున్న వర్గులలో స్వవర్గుకు పంచమవర్గు శత్రుస్థానముగాన అట్టి శత్రువర్గదిశయగు స్వవర్గునకు పంచమవర్గదిశనున్నూ నివాసమునకు అర్వాణముకాదు.

## గ్రామార్వణము

శ్లో. గ్రామచక్రం నరాకారం సర్వావయవ సంయుతం ।
జన్మనక్షత్రమారభ్య గ్రామ తారాంతం గణేనబుధః ।

మస్తకే పంచలాభాయ ముఖే తిణ ధనక్షయః ।
కుక్షౌ పంచధనః ధాన్యం పద్భ్యాం దేస్త్రీ మృతిర్భవేత్ ॥
పృష్ఠేచైకంభయం పీడా నాభౌచత్వారి సంపదః.
గుహ్యేచైకం మానహానిహస్తే చైకంతు క్రందనం ।
వామేచైకం రేఖేనాగ్రా చక్ర నరాకృతిః.

తా. గ్రామార్జ్యణ మూరోపిధమెట్లనగా మనుష్యుని ఆకార ముగా సర్వావయవములతో కూడిన ఆకృతిని చక్రముగా రెంచి తమ నామనక్షత్రము మొదలు గ్రామ నామనక్షత్రమువరకూ లెక్కించగా వచ్చిన సంఖ్య యొక్క ఫలం ఈ క్రిందివిధముగా ఫలములనెరుంగునది ఎట్లనగా? మనుష్యాకారముగా నున్న చక్రశిరస్సున 5 నక్షత్రములవరకు లాభమున్ను ముఖమందు 3 నక్షత్రములవరకూ ధనక్షయ మున్నూ అట్లే కుక్షియందు 5 నక్షత్రములు ధనధాన్యమున్నూ, పాద ములందు 6 నక్షత్రములు స్త్రీ మృతియు పృష్ఠమందు నక్షత్రము భయము, పీడయున్నూ, నాభియందు 4 నక్షత్రములు సంపదయున్నూ గుహ్యప్రదేశమందు 1 నక్షత్రము మానహానియు, కుడిహస్తమున 1 న॥ రోదనమున్నూ, ఎడమహస్తమున 1 న॥ భేదమునున్నూ ఫల ములనెరింగి అర్జ్యణాదులు గ్రహించవలెను. (శాస్త్రవాడుక ననుసరించి జన్మనక్షత్రము వర్జ్య) అని శ్లోకములో వుండివున్ననూ అర్జ్యణవిష యములో ధర్మశాస్త్రప్రకారము నామనక్షత్రమునే అనుసరించి అర్జ్య ణాదులు గ్రహించవలెను.

## గృహనిరూపణ

శ్లో. దీర్ఘవిస్తారసంఖ్యైక్యాచ్చాష్ట భిర్గుణితే తథా ॥
నవభిస్తుహరేద్భాగం శేషాంకే ఫలమాదిశేత్ ।

తస్కరభోగ విచక్షణదాతా నృపతినపుంసకౌ ।
ధనాఢ్యశ్చ దరిద్రశ్చభయదో నవమస్తథా.

తా. నిరూపణచేయదగ్గ గృహావరణయొక్క మొత్తపు పొడవు వెడల్పునున్నూకలిపి ఎనిమిదిచే గుణించి తొమ్మిదిచే భాగించగా వచ్చు శేషసంఖ్యవలన ఫలములు ఎట్లనగా 1 తస్కర, 2 భోగ, 3 విచక్షణ, 4 దాతా, 5 నృపతి, 6 నపుంసక, 7 ధనాఢ్యః, 8 దరిద్రము, 9 భయదము ఇట్లెరుంగవలయును.

సంపూర్ణము.



# పూర్ణాయుర్దాయ వాస్తుపదకముల జంత్రి

| పదక | ధన | ఋణ | వార | తిథి | నక్ష | అయ | ఆయుః | అంశ | దిక్పతి | యోగ | కరణ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 7 | 8 | 5 | 7 | 12 | 2 | 7 | 63 | 6 | 7 | 1 | 7 |
| 8 | 4 | 8 | 2 | 18 | 10 | 8 | 72 | 3 | 8 | 5 | 5 |
| 9 | 12 | 3 | 4 | 24 | 18 | 1 | 81 | 9 | 1 | 3 | 3 |
| 10 | 8 | 6 | 6 | 30 | 26 | 2 | 90 | 6 | 2 | 3 | 1 |
| 11 | 4 | 1 | 1 | 6 | 7 | 3 | 99 | 3 | 3 | 17 | 6 |
| 12 | 12 | 4 | 3 | 12 | 15 | 4 | 110 | 9 | 4 | 21 | 4 |
| 13 | 8 | 7 | 5 | 18 | 23 | 5 | 117 | 6 | 5 | 25 | 2 |
| 21 | 4 | 7 | 7 | 6 | 6 | 5 | 69 | 9 | 5 | 3 | 7 |
| 22 | 12 | 2 | 2 | 12 | 14 | 6 | 78 | 6 | 6 | 7 | 5 |
| 23 | 8 | 5 | 4 | 18 | 22 | 7 | 87 | 3 | 7 | 11 | 3 |
| 24 | 12 | 8 | 6 | 24 | 3 | 8 | 96 | 9 | 8 | 15 | 1 |
| 25 | 8 | 3 | 1 | 30 | 11 | 1 | 105 | 6 | 1 | 19 | 6 |
| 26 | 4 | 6 | 3 | 6 | 19 | 2 | 114 | 3 | 2 | 23 | 4 |
| 34 | 12 | 6 | 5 | 12 | 2 | 2 | 66 | 6 | 2 | 1 | 2 |
| 35 | 8 | 1 | 3 | 30 | 10 | 3 | 75 | 3 | 3 | 5 | 7 |
| 36 | 12 | 4 | 2 | 6 | 18 | 4 | 84 | 9 | 4 | 9 | 5 |
| 37 | 8 | 7 | 4 | 12 | 26 | 5 | 93 | 6 | 5 | 13 | 3 |
| 38 | 4 | 2 | 6 | 18 | 7 | 6 | 102 | 3 | 6 | 17 | 1 |
| 39 | 12 | 5 | 1 | 24 | 15 | 7 | 111 | 9 | 7 | 21 | 6 |
| 40 | 8 | 8 | 3 | 30 | 23 | 8 | 120 | 6 | 8 | 25 | 4 |
| 47 | 4 | 5 | 3 | 12 | 5 | 7 | 63 | 3 | 7 | 26 | 4 |
| 48 | 12 | 8 | 5 | 18 | 6 | 8 | 72 | 9 | 8 | 3 | 2 |
| 49 | 8 | 3 | 7 | 24 | 14 | 1 | 81 | 6 | 1 | 7 | 7 |
| 50 | 4 | 6 | 2 | 30 | 22 | 2 | 90 | 3 | 2 | 11 | 5 |
| 51 | 12 | 1 | 4 | 6 | 3 | 3 | 99 | 9 | 3 | 15 | 3 |
| 52 | 8 | 4 | 6 | 12 | 11 | 4 | 108 | 6 | 4 | 19 | 1 |
| 53 | 4 | 7 | 1 | 18 | 19 | 5 | 117 | 3 | 5 | 23 | 6 |
| 61 | 8 | 7 | 3 | 6 | 2 | 5 | 69 | 6 | 5 | 1 | 4 |
| 62 | 4 | 2 | 5 | 12 | 10 | 6 | 78 | 3 | 6 | 5 | 2 |
| 63 | 12 | 5 | 7 | 18 | 18 | 7 | 87 | 9 | 7 | 9 | 3 |
| 64 | 8 | 8 | 2 | 24 | 26 | 8 | 96 | 6 | 8 | 12 | 5 |

| పడక | ధన | ఋణ | వార | తిధి | నక్ష | ఆయ | ఆయుః | అంశ | దిక్పాల | యోగ | కరణ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 65 | 4 | 3 | 4 | 30 | 7 | 1 | 105 | 3 | 1 | 17 | 3 |
| 66 | 12 | 6 | 6 | 6 | 15 | 2 | 114 | 9 | 2 | 21 | 1 |
| 7 | 4 | 6 | 1 | 24 | 25 | 2 | 66 | 3 | 2 | 26 | 6 |
| 75 | 12 | 1 | 3 | 30 | 6 | 3 | 75 | 9 | 3 | 3 | 4 |
| 76 | 8 | 4 | 5 | 6 | 14 | 4 | 84 | 6 | 4 | 7 | 4 |
| 77 | 4 | 7 | 7 | 12 | 22 | 5 | 93 | 3 | 5 | 11 | 7 |
| 78 | 12 | 2 | 2 | 18 | 3 | 6 | 102 | 9 | 6 | 15 | 5 |
| 79 | 8 | 5 | 4 | 24 | 11 | 7 | 111 | 6 | 7 | 19 | 3 |
| 80 | 4 | 8 | 6 | 30 | 19 | 8 | 120 | 3 | 8 | 23 | 1 |
| 87 | 12 | 5 | 6 | 12 | 21 | 7 | 63 | 9 | 7 | 24 | 1 |
| 88 | 8 | 8 | 1 | 18 | 2 | 8 | 72 | 6 | 8 | 1 | 6 |
| 89 | 4 | 3 | 3 | 24 | 10 | 1 | 81 | 3 | 1 | 5 | 4 |
| 90 | 12 | 6 | 5 | 30 | 18 | 2 | 90 | 9 | 2 | 9 | 2 |
| 91 | 8 | 1 | 7 | 6 | 26 | 3 | 99 | 6 | 3 | 13 | 7 |
| 92 | 4 | 4 | 2 | 12 | 7 | 4 | 108 | 3 | 4 | 17 | 5 |
| 93 | 12 | 7 | 4 | 18 | 15 | 5 | 117 | 9 | 5 | 21 | 3 |
| 101 | 4 | 7 | 6 | 6 | 25 | 5 | 69 | 3 | 5 | 26 | 1 |
| 102 | 12 | 2 | 1 | 12 | 6 | 6 | 78 | 9 | 6 | 3 | 6 |
| 103 | 8 | 5 | 3 | 18 | 14 | 7 | 87 | 6 | 7 | 7 | 4 |
| 104 | 4 | 8 | 5 | 24 | 22 | 8 | 96 | 3 | 8 | 11 | 2 |
| 105 | 12 | 3 | 7 | 30 | 3 | 1 | 105 | 9 | 1 | 15 | 5 |
| 106 | 8 | 6 | 2 | 6 | 11 | 2 | 114 | 6 | 2 | 19 | 5 |
| 114 | 12 | 6 | 4 | 24 | 21 | 2 | 66 | 9 | 2 | 24 | 3 |
| 115 | 8 | 1 | 6 | 30 | 2 | 3 | 75 | 6 | 3 | 1 | 1 |
| 116 | 4 | 4 | 1 | 6 | 10 | 4 | 84 | 3 | 4 | 5 | 6 |
| 117 | 12 | 7 | 3 | 12 | 18 | 5 | 93 | 9 | 5 | 9 | 4 |
| 118 | 8 | 2 | 5 | 18 | 26 | 6 | 102 | 9 | 6 | 13 | 2 |
| 119 | 4 | 5 | 7 | 24 | 7 | 7 | 111 | 3 | 7 | 17 | 7 |
| 120 | 12 | 8 | 2 | 30 | 15 | 8 | 120 | 9 | 8 | 21 | 5 |
| 127 | 8 | 5 | 2 | 12 | 17 | 7 | 63 | 6 | 7 | 22 | 5 |
| 128 | 4 | 8 | 4 | 18 | 25 | 8 | 72 | 3 | 8 | 26 | 3 |
| 129 | 12 | 3 | 6 | 24 | 6 | 1 | 81 | 9 | 1 | 3 | 1 |
| 130 | 8 | 6 | 1 | 30 | 14 | 2 | 90 | 6 | 2 | 7 | 6 |
| 331 | 4 | 1 | 3 | 6 | 22 | 3 | 99 | 3 | 3 | 11 | 4 |
| 132 | 12 | 4 | 5 | 12 | 3 | 4 | 108 | 9 | 4 | 15 | 2 |

| పదక | ధన | ఋణ | వార | తిథి | నక్ష | ఆయ | ఆయుః | అంశ | దిక్పతి | యోగ | కరణ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 133 | 8 | 7 | 7 | 18 | 11 | 5 | 117 | 6 | 5 | 19 | 7 |
| 141 | 12 | 7 | 2 | 6 | 21 | 5 | 69 | 9 | 5 | 24 | 5 |
| 142 | 8 | 2 | 4 | 12 | 2 | 6 | 78 | 6 | 6 | 1 | 3 |
| 143 | 4 | 5 | 6 | 18 | 10 | 7 | 87 | 3 | 7 | 5 | 1 |
| 144 | 12 | 8 | 1 | 24 | 18 | 8 | 96 | 9 | 8 | 9 | 6 |
| 145 | 8 | 3 | 3 | 30 | 26 | 1 | 105 | 6 | 1 | 13 | 4 |
| 146 | 4 | 6 | 5 | 6 | 7 | 2 | 114 | 3 | 2 | 17 | 2 |
| 154 | 8 | 6 | 7 | 24 | 17 | 2 | 66 | 6 | 2 | 22 | 7 |
| 155 | 4 | 1 | 2 | 30 | 25 | 3 | 75 | 3 | 3 | 26 | 5 |
| 156 | 12 | 4 | 4 | 6 | 6 | 4 | 84 | 9 | 4 | 3 | 3 |
| 157 | 8 | 7 | 6 | 12 | 14 | 5 | 93 | 6 | 5 | 7 | 1 |
| 158 | 4 | 2 | 1 | 18 | 22 | 6 | 102 | 3 | 6 | 18 | 6 |
| 159 | 12 | 5 | 3 | 24 | 3 | 7 | 111 | 9 | 7 | 15 | 4 |
| 167 | 4 | 5 | 5 | 12 | 13 | 7 | 63 | 3 | 7 | 20 | 2 |
| 168 | 12 | 8 | 7 | 18 | 21 | 8 | 62 | 9 | 8 | 24 | 7 |
| 169 | 8 | 3 | 2 | 24 | 2 | 1 | 81 | 6 | 1 | 1 | 5 |
| 170 | 4 | 6 | 4 | 39 | 10 | 2 | 90 | 3 | 2 | 5 | 3 |
| 171 | 12 | 1 | 6 | 6 | 18 | 3 | 99 | 9 | 3 | 9 | 1 |
| 172 | 8 | 4 | 1 | 12 | 26 | 4 | 108 | 6 | 4 | 13 | 6 |
| 173 | 4 | 7 | 3 | 18 | 7 | 5 | 117 | 3 | 5 | 17 | 4 |
| 181 | 8 | 7 | 5 | 6 | 17 | 5 | 69 | 6 | 5 | 22 | 2 |
| 182 | 4 | 2 | 7 | 12 | 25 | 6 | 78 | 3 | 6 | 26 | 7 |
| 183 | 12 | 5 | 2 | 18 | 6 | 7 | 87 | 9 | 7 | 3 | 5 |
| 184 | 8 | 8 | 4 | 24 | 14 | 8 | 93 | 6 | 8 | 7 | 3 |
| 185 | 4 | 3 | 6 | 30 | 22 | 1 | 105 | 3 | 1 | 11 | 1 |
| 186 | 12 | 6 | 1 | 6 | 3 | 2 | 114 | 9 | 2 | 15 | 6 |
| 195 | 12 | 1 | 5 | 30 | 21 | 3 | 75 | 9 | 3 | 24 | 2 |
| 196 | 8 | 4 | 7 | 6 | 2 | 4 | 84 | 6 | 4 | 1 | 7 |
| 197 | 4 | 7 | 2 | 12 | 10 | 5 | 93 | 3 | 5 | 5 | 5 |
| 198 | 12 | 2 | 4 | 18 | 18 | 6 | 102 | 9 | 6 | 9 | 2 |
| 208 | 8 | 8 | 3 | 18 | 17 | 8 | 72 | 6 | 8 | 22 | 4 |
| 209 | 4 | 3 | 5 | 24 | 25 | 1 | 81 | 3 | 1 | 26 | 3 |
| 210 | 12 | 6 | 7 | 30 | 6 | 2 | 90 | 9 | 2 | 3 | 7 |
| 211 | 8 | 1 | 2 | 6 | 14 | 3 | 93 | 6 | 3 | 7 | 5 |
| 212 | 4 | 4 | 4 | 12 | 22 | 4 | 108 | 3 | 4 | 11 | 3 |

| పదక | ధన | ఋణ | వార | తిధి | నక్ష | ఆయ | ఆయుః | అంశ | దిక్పతి | యోగ | కరణ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 213 | 12 | 7 | 6 | 18 | 3 | 5 | 117 | 9 | 5 | 15 | 1 |
| 223 | 8 | 5 | 5 | 18 | 2 | 7 | 97 | 6 | 7 | 1 | 4 |
| 224 | 4 | 8 | 7 | 24 | 10 | 8 | 96 | [illegible] | 8 | 5 | 1 |
| 225 | 12 | 3 | 2 | 30 | 18 | 1 | 10[illegible] | [illegible] | 1 | 9 | 7 |
| 226 | 8 | 6 | 4 | 6 | 26 | 2 | 111 | 6 | 2 | 13 | 5 |
| 235 | 8 | 1 | 1 | 30 | 17 | 3 | 75 | 6 | [illegible] | 22 | 1 |
| 236 | 4 | 4 | 3 | 6 | 25 | 4 | 81 | 3 | 4 | 26 | 6 |
| 237 | 12 | 7 | 5 | 12 | 6 | 5 | 93 | 9 | 5 | 3 | 4 |
| 238 | 8 | 2 | 7 | 18 | 14 | 6 | 102 | 6 | 6 | 7 | 2 |
| 239 | 4 | 5 | 2 | 24 | 22 | 7 | 111 | 3 | 7 | 11 | 7 |
| 240 | 12 | 8 | 5 | 30 | 3 | 8 | 1[illegible]0 | 9 | 8 | 15 | 5 |

| గజం 1కి 36అంగుళములు | వార, ఆయ, వయో, దిక్పతులకు గ. అం | ధన నక్షత్రములకు | తిధి, అంశ | ఋణమునకు | అంగులములు | వార, ఆయ, వయో, దిక్పతులకు గ. అం | ధన నక్షత్రములకు | తిధి. అంశ | ఋణమునకు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 0_9 | 0_8 | 0_6 | 0_3 | 19 | 4_27 | 4_8 | 3_6 | 1_21 |
| 2 | 0 18 | 0-16 | 0_12 | 0_6 | 20 | 5_0 | 4.16 | 3 12 | 1_24 |
| 3 | 0 27 | 0.24 | 0_18 | 0_9 | 21 | 5 9 | 4_24 | 3 18 | 1_27 |
| 4 | 1_0 | 0.32 | 0_24 | 0_12 | 22 | 5 18 | 4 32 | 3 24 | 1_30 |
| 5 | 1_9 | 1_4 | 0_30 | 0_15 | 23 | 5_27 | 5_4 | 3 30 | 1_33 |
| 6 | 1 18 | 1 12 | 1_0 | 0 18 | 24 | 6_0 | 5_12 | 4_0 | 2_0 |
| 7 | 1_27 | 1_20 | 1_6 | 0_21 | 25 | 6_9 | 5 20 | 4_6 | 2_3 |
| 8 | 2_0 | 1.28 | 1 12 | 0_24 | 26 | 6_18 | 5 28 | 4_12 | 2.6 |
| 9 | 2_9 | 2 0 | 1 18 | 0_27 | 27 | 6_27 | 6_0 | 4_18 | 2_9 |
| 10 | 2_18 | 2_8 | 1_24 | 0_30 | 28 | 7_0 | 6 8 | 4_24 | 2_12 |
| 11 | 2_27 | 2.16 | 1_30 | 0_33 | 29 | 7_9 | 6_16 | 4_30 | 2_15 |
| 12 | 3_0 | 2 24 | 2_0 | 1_0 | 30 | 7_18 | 6_24 | 5_0 | 2_18 |
| 13 | 3_9 | 2 32 | 2_6 | 1.3 | 31 | 7 27 | 6 32 | 5_6 | 2_21 |
| 14 | 3_18 | 3_4 | 2 12 | 1_6 | 32 | 8_0 | 7_4 | 5_12 | 2-24 |
| 15 | 3_27 | 3 12 | 2 18 | 1_9 | 33 | 8_9 | 7_12 | 5_18 | 2_27 |
| 16 | 4_0 | 3_20 | 2_24 | 1 12 | 34 | 8 18 | 7_20 | 5_24 | 2_30 |
| 17 | 4_9 | 3_28 | 2_30 | 1_15 | 35 | 8_27 | 7_28 | 5_30 | 2_33 |
| 18 | [illegible] | 4_0 | 3_0 | 1_18 | 36 | 9_0 | 8_0 | 6_0 | 3 0 |

| వీసములు 16 | వార, ఆయ, వయొ, దిక్కు | ధన, నక్ష | తిథి, అంశ | రుణ | వీసములు | వా°, ఆయ, వయొ, దిక్కు | ధన, నక్ష | తిథి, అంశ | రుణ |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 0_9 | 0_8 | _6 | 0_3 | 9 | 5_1 | 4_8 | 3_6 | 1_11 |
| 2 | 1_2 | 1_0 | 0_12 | 0_6 | 10 | 5_10 | 5_0 | 3_12 | 1_14 |
| 3 | 1 11 | 1_8 | 1 2 | 0_9 | 11 | 6_3 | 5_8 | 4_2 | 2_1 |
| 4 | 2_4 | 2_0 | 1_8 | 0_12 | 12 | 6_12 | 6_0 | 4_8 | 2_4 |
| 5 | 2_13 | 2_8 | 1_14 | 0_15 | 13 | 7_5 | 6_8 | 4_14 | 2_7 |
| 6 | 3_6 | 3_0 | 2_4 | 1_2 | 14 | 7_14 | 7_0 | 5_4 | 2_10 |
| 7 | 3_15 | 3_8 | 2_10 | 1_5 | 15 | 8_7 | 7_8 | 5_10 | 2_13 |
| 8 | 4_8 | 4_0 | 3_0 | 1_8 | 14 | 9_0 | 8_0 | 6_0 | 3_0 |

## అడుగు 1 కి ¼ పాతికి అంగులం చొ॥ స్కేలుటేబుల్

| అ | అం | | | | |
|---|---|---|---|---|---|
| 1 | ¼ | 21 | 5¼ | 41 | 10¼ |
| 2 | ½ | 22 | 5½ | 42 | 10½ |
| 3 | ¾ | 23 | 5¾ | 43 | 10¾ |
| 4 | 1 | 4 | 6 | 44 | 11 |
| 5 | 1¼ | 25 | 6¼ | 45 | 11¼ |
| 6 | 1½ | 26 | 6½ | 46 | 11½ |
| 7 | 1¾ | 27 | 6¾ | 47 | 11¾ |
| 8 | 2 | 28 | 7 | 48 | 12 |
| 9 | 2¼ | 29 | 7¼ | 49 | 12¼ |
| 10 | 2½ | 30 | 7½ | 50 | 12½ |
| 11 | 2¾ | 3 | 7¾ | 51 | 12¾ |
| 12 | 3 | 32 | 8 | 52 | 13 |
| 13 | 3¼ | 33 | 8¼ | 53 | 13¼ |
| 14 | 3½ | 34 | 8½ | 54 | 13½ |
| 15 | 3¾ | 35 | 8¾ | 55 | 13¾ |
| 16 | 4 | 36 | 9 | 56 | 14 |
| 17 | 4¼ | 37 | 9¼ | 57 | 14¼ |
| 18 | 4½ | 38 | 9½ | 58 | 14½ |
| 19 | 4¾ | 39 | 9¾ | 59 | 14¾ |
| 20 | 5 | 40 | 10 | 60 | 15 |

ఓం హ్రీం నమో భగవన్ వాస్తుపురుష, మహా బలపరాక్రమ, సర్వదేవతాశ్రితశరీర, బ్రహ్మపుత్ర, సకలబ్రహ్మాండధారిన్, భూమ్యర్పిత మస్తక పురపత్తన ప్రాసాద గృహ వాపీకూపాది సన్నివేశసాన్నిధ్యకర విశ్వంభర, పరమపురుష స్వరూప। శంకచక్ర శాజ్ఞ ధనుః కర వరదాభయహస్త వాస్తో నమస్తే॥ నమస్తే॥

ఏహ్యేహి భగవన్ వాస్తో। సర్వదైవైరధిష్ఠిత భగవన్ కురుకల్యాణం క్షేత్రేస్మిన్ సన్నిధోభవ॥

జన్మనస్స ప్తఘటికాః ద్విపదేకశనాడికాః
ప్రత్యక్తే పంచఘటికాః నైధనేకాదశ స్తథా
శాకం గుడం చలవణం సతిలం కాంచనం క్రమాత్
తారా దోషవకుర్వీత విరాహవచనంతథా॥

సర్వమంగళ కార్యాణి తిషు జన్మసు కారయేత్
వివాహ శ్రాద్ధభైషజ్య యాత్రా క్షౌరాణి వర్జయేత్॥

ఉలూఖలం పిష్టయం తం పిత్రూణాం పాదశౌచనం
మహానసం జలస్థానం గృహయామ్యేకదాశుభం॥

పక్షిశుక్లే శీతరశ్మిర్గళ్లీయాన్న ప్రాధాన్యం తారాకాయా
శ్చతత్ర । శక్త్యాయుక్తై విద్యమానేచ కాంతే।
నస్వాతంత్ర్యం యోషితః క్వాపిదృష్టం॥

" భృగురత్రిర్వసిష్టశ్చ విశ్వకర్మామయ స్తథా
నారదో నగ్నజిచ్చైవ విశాలాక్షః పురందరః
బ్రహ్మకుమారోనం దీశః శౌనకో భర్గవ వచ
వాసుదేవో । నిరుద్ధశ్చతథా శుక్రబృహస్పతి
అష్టాదశైతేవిఖ్యాతాః శిల్పశాస్త్రోపదేశకాః॥

సమాప్తము.

శ్రీ రాజేశ్వరి ప్రెస్, రాజమహేంద్రవరం—1940.

| వచన పురాణములు | | ★ నవీన నాటకములు | |
|---|---|---|---|
| శివపురాణం 600 పే॥ బైండు | 6_0 | భక్తత్యాగయ్య | 1_8 |
| బ్రహ్మపురాణం ,, | 5_0 | భక్తపోతన | 1_8 |
| వామనపురాణం ,, | 6_0 | మైరావణ | 1_8 |
| బసవపురాణం (అట్టబైండు) | 3_0 | ప్రచండభీమకవి | 1_8 |
| స్కాంధపురాణం ,, | 2_8 | తాన్‌సేన్ | 1_8 |
| శివరహస్యఖండం ,, | 5_0 | దీవార్ | 1_8 |
| బ్రహ్మోత్తరఖండం | 2_0 | అహల్య | 1_8 |
| చెన్నబసవపురాణం | 2_0 | మీరాబాయి | 1_4 |

నేటి నవభారత సమైక్యతకు కావలసింది? హిందీ

రాజా హిందీ తెలుగు భాషాబోధిని

హిందీ లిపి లేకుండా మాటలాడటానికి 8వ కూర్పు 1_0_0

రాజా హిందీ తెలుగు కోష్ (ఫుల్ క్యాలికో బైండు)

15 వేల హిందీ, సంస్కృతపదజాల నిఘంటువు. 5_0_0

రాజా హిందీ తెలుగు స్వబోధిని

హిందీ లిపి, వ్యాకరణ విషయాలతో కట్ బైండు 1_8_0

రాజా హిందీ తెలుగు బాలశిక్ష

ప్రాథమిక హిందీపరిజ్ఞానానికి లిపితో సహా వెల 0_4_0

వలయువారు:

కాళహస్తి తమ్మారావు అండు సన్సు,

సంస్కృతాంధ్ర బుక్‌డిపో, (స్థాపితం 1882) రాజమండ్రి.